TIMES OF VARTHA (21-12-2024 )MADk_times of varha main (13-2).qxd 12/21/2024 6:30 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ శనివారం, 21 - డిసెంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 136 పేజీలు 09 వెల : 6/-




## దోపిడీ కోసం
# తెచ్చిందే ధరణి

- యాజమాన్య హక్కుల కోసమే భూ భారతి
- రాష్ట్ర భూ వివరాలన్నీ దేశాలు దాటించారు
- అర్ధరాత్రుళ్లు అక్రమ రిజిస్ట్రేషన్లు విదేశాల నుంచి చేశారు
- కేసీఆర్, కేటీఆర్ దీనికి బాధ్యులు
- వారిని వదిలేది లేదు : అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

భూ యజమానుల హక్కులు కాపాడేందుకే తెలంగాణ భూ భారతి (భూమిపై హక్కుల రికార్డు) బిల్లు-2024ను తీసుకొచ్చామని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీలో ఈ బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. భూ భారతి ప్రాధాన్యతను వివరిస్తూనే, బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 'ధరణి' వెబ్ పోర్టల్ కుంభకోణాన్నీ వివరించారు. భూములకు సంబంధించిన చర్చను అసెంబ్లీలో చేపట్టడం ద్వారా రాష్ట్ర రైతాంగానికి మేలు జరగాలని తాము భావిస్తున్నామన్నారు.

మిగతా 9లో..

## సిఎంఆర్ వడ్లు అమ్ముకొని
# కుబేరులైన మిల్లర్లు?

- అధికారుల కనుసన్నల్లో కుబేరులైన రైస్ మిల్లర్లు
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో పది నెలల క్రితం విజిలెన్స్ అధికారులు మిల్లులపై దాడులు
- వెలుగు చూసిన సీఎంఆర్ కుంభకోణం
- రాష్ట్రంలో 2500 రైస్ మిల్లులు, 950 పార్ బాయిల్డ్ రైస్ మిల్లులు
- యాదాద్రి భువనగిరి జిల్లాలో 51 మిల్లులలో సిఎంఆర్ ధాన్యం అమ్ముకున్న 40 మిల్లులు
- పరిస్థితులు తిరుగబడటంతో కోట్లాది రూపాయలను క్షణాలలో ప్రభుత్వానికి చెల్లిస్తున్న మిల్లర్లు
- మిల్లులలో పార్ట్నర్ షిప్ కలిగిన ఉన్న కొందరు అధికారులు?
- కొన్ని మిల్లులకు అధికారులే గాడ్ ఫాదర్లు..
- నిఘా అధికారులు తీగ లాగితే డొంక కదులుతుంది



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2500 రైస్ మిల్లులు, 950 పార్ బాయిల్డ్ రైస్ మిల్లులు కలిగి ఉన్నట్లు అధికార గణాంకాలు తెలుపుతున్నాయి. అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలలోని వివిధ ప్రాంతాల్లో 51 రైస్ మిల్లులు, పార్ బాయిల్ రైస్ మిల్లులో ఉన్నాయి. అన్నదాతలు పండించిన ధాన్యాలను పౌర సరఫరాల శాఖ వివిధ ప్రభుత్వ ఏజెన్సీలు, ఐకెపి కేంద్రాల ద్వారా ప్రతి సీజన్ లో కొనుగోలు చేసిన వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాలను,క్లస్టర్ బిల్లింగ్ రైస్ కోసం ప్రతి రైస్ మిల్లుకు పౌర సరఫరాల శాఖ కేటాయించిన టార్గెట్ ల మేరకు నిల్వ ఉంచుతుంది. ఐకెపి సెంటర్ల నుండి దిగుమతి చేసుకుంటున్న ప్రభుత్వ ధాన్యాన్ని మిల్లర్లు, ధాన్యం రంగు మారిందని, తరుగు పేరిట ప్రతి క్వింటా ధాన్యానికి ఒకటి,రెండు నుంచి మూడు కిలోల వడ్లను తరుగు పేరిట తగ్గించి రసీదులను రైతులకు ఇస్తుంటారూ. ఇదిలా ఉండగా ప్రభుత్వం సేకరించిన ప్రతి క్వింటా పార్ బాఇల్డ్ ధాన్యానికి మిల్లర్లు 68 కేజీల సీఎంఆర్ పచ్చి బియ్యాం, అదేవిధంగా ప్రతి క్వింటా వడ్లకు 67 కేజీల సీఎంఆర్ బియ్యాన్ని మిల్లుల యజమాన్యం చెల్లిస్తుంది. తదుపరివారు క్లస్టర్ మిల్లింగ్ రైస్‌ను ఎఫ్‌సిఐకి ఎగుమతి చేయాల్సి ఉంటుంది. అంతేగాక ప్రభుత్వం మిల్లర్లకు ప్రతి క్వింటా పార్ బాయిల్ బియ్యానికి 50 రూపాయల కమిషన్, పచ్చి బియానికైతే రూ.40ల కమిషన్ చెల్లిస్తుంది, తౌడు, నూకలు, పొట్టును మిల్లర్లే విక్రయించుకుంటారు. మిల్లర్లుకు మిగిలిన తౌడును వారు రాష్ట్రంలోని 30 సాల్వెంట్ కంపెనీలకు విక్రయిస్తుంటారు. తౌడు ద్వారా సాల్వెంట్

మిగతా 9లో..

## ఫార్ములా- ఈ రేస్ కేసులో
# అణాపైసా అవినీతి లేదు

- ఫార్ములా ఈ-రేస్‌పై మంత్రి పొన్నం ప్రకటనే ఇందుకు నిదర్శనం
- హెచ్ఎండిఏ స్వతంత్ర సంస్థ.. ప్రతి కార్యక్రమానికి ప్రభుత్వ అనుమతి అవసరం లేదు
- నాపై పెట్టిన కేసు నిలబడదు
- ఓఆర్ఆర్‌ను టివోటి తరహాలో లీజుకిచ్చాం
- కేబినెట్ సబ్ కమిటీ సిఫారసుల మేరకే ఈ నిర్ణయం: కెటిఆర్
- టిఒటి తరహాలోనే ఓఆర్ఆర్ లీజు
- ఆ డబ్బును రైతు రుణమాఫీకి వినియోగించాం
- అవినీతి జరిగితే లీజును సిఎం ఎందుకు రద్దు చేయట్లేదు?
- ప్రశ్నించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఫార్ములా- ఈ రేస్ కేసులో అణాపైసా అవినీతి లేదని బిఆర్ఎస్ వ ర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాటలతో ఈ కేసులో అవినీతి లేదని తేలిందని స్పష్టం చేశారు. ప్రొసీజర్ కరెక్ట్‌గా లేదని మాత్రమే అన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం కేసుపై ముందుకు వెళ్తే న్యాయపరంగా ఎదుర్కొంటామని అన్నారు. హెచ్ఎండిఏ ఒక కార్పోరేషన్ అని, హైదరాబాద్ నగర ప్రగతికి పనికి వచ్చే ఏ కార్యక్రమానికైనా డబ్బులు ఖర్చు చేయవచ్చని చెప్పారు. హెచ్ఎండిఏ చేసే ప్రతి పనికి ప్రభుత్వ అనుమతి అవసరం లేదని చట్టంలోనే ఉందని, దానికి ఆ మేరకు స్వతంత్రత ఉం దని వివరించారు. అసెంబ్లీ లాబీలో శు క్రవారం మీడియా ప్రతినిధులతో కెటిఆర్ ఇష్టాగోష్టిగా మా ట్లాడారు. ఫార్ములా -ఈ కార్ రేస్ కేసులో కొందరు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. సిఎంను ఎవరో తప్పుదోవ పట్టిస్తున్నారా లేదా ముఖ్యమంత్రే అందరినీ తప్పుదోవ పట్టిస్తున్నారో అర్థం కావడంలేదని చెప్పారు. తనపై కేసు నిలబడదని స్పష్టం చేశారు. ఈ కేసు విషయంలో న్యాయపరంగా ముందుకు వెళ్తామని, లంచ్ మోషన్ పిటిషన్‌పై న్యాయస్థానం తేలుస్తుందని అన్నారు.

### ఓఆర్ఆర్ లీజును ఎందుకు రద్దుచేయట్లేదు..?

ఓఆర్ఆర్ లీజు అంశంలో సిట్ ఏర్పాటుపై కెటిఆర్ స్పందించారు. టిఒటి పద్ధతి దేశంలో ఇప్పటికే అమలులో ఉందని, ఔటర్ రింగ్ రోడ్డు లీజు డబ్బును రైతు రుణమాఫీకి ఉ పయోగించామని కెటిఆర్ చెప్పారు. ఆర్థిక వనరుల సమీకరణపై అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ అనేక సూచనలు ఇచ్చిందని, ఓఆర్ఆర్ నుంచి డబ్బులు సేకరించవచ్చని సూచించిందని పేర్కొన్నారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఎఐ) జాతీయ రహదారులు నుంచి డబ్బులు సేకరిస్తున్న టిఒటి తరహాలోనే ఓఆర్ఆర్ లీజు నుంచి డబ్బులను సేకరించామని తెలిపారు. ప్రైవేట్ కంపెనీకి లబ్ధి చేకూర్చినట్టు ఆరోపిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి ఆ కంపెనీతో లీజుని ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో ఓఆర్ఆర్ లీజుపై రూ.లక్ష కోట్ల అవినీతి అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడిన అడ్డగోలు మాటలపై హెచ్ఎండిఏ పరువు నష్టం కేసు వేసిందని, ఇప్పటికీ ఆ కేసు అలాగే ఉ ందని అన్నారు. రేవంత్‌రెడ్డి

మిగతా 9లో..



# ఇది డొల్ల కేసు..

- ఈ- కారు రేసింగ్ కేసులో కెటిఆర్ నైతిక విజయం
- ఆయనపై పెట్టిన కేసులో పసలేదని తొలి అడుగులోనే తేలిపోయింది
- అసెంబ్లీలో రేవంత్ పచ్చి అబద్ధాలు మాట్లాడారు
- రూ.600కోట్ల అవినీతి అంటూ అసత్యాలు చెప్పారు
- నిజానికి రూ.700కోట్ల లాభం తెచ్చిపెట్టిన ఈ-కారు రేసింగ్:హరీశ్‌రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తొలి అడుగులోనే తమ పార్టీ నేత కెటిఆర్ నైతిక విజయం సాధించారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీశ్ రావు పేర్కొన్నారు. ఇది డొల్ల కేసు అని మొదటి అడుగులోనే స్పష్టమైందని వ్యా ఖ్యానించారు. సిఎం రేవంత్‌రెడ్డి ఫార్ములా -ఈ రే సు అంశంపై అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని మండిపడ్డారు. ఫార్ములా- ఈ రేసింగ్‌పై అ సెంబ్లీలో చర్చించాలని కోరితే.. బిఆర్ఎస్ సభ్యుల ను సభ నుంచి బయటకు పంపి చర్చించారని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచా రి, ఎంఎల్‌ఎలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, కె.పి.వివేకానంద, దేశపతి శ్రీనివాస్ తదితరులతో కలిసి హరీష్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు.

మిగతా 9లో..

TIMES OF VARTHA (21-12-2024 )MADk_times of varha main (13-2).qxd 12/21/2024 6:30 AM Page 2



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
21-12-2024



## సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణి



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి మాక్లూర్ మండల మాదాపూర్‌లో చేపట్టారు. బాధితులు మాధవత్ గంగాధర్ అనారోగ్యముతో యుండి చికిత్స తీసుకున్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ బాధితునికి రూ .46,500లు మంజూరయ్యాయి. ఈ చెక్కును ఆర్మూర్ నియోజక వర్గం ఎమ్మెల్లే పైడి రాకేష్ రెడ్డి అదేను సారం,మాక్లూర్ మండల బిజెవైఎం అధ్యక్షులు రాథోడ్ రాజశేఖర్ శుక్రవారం బాధితులకు అందించారు. రాజశేఖర్ మాట్లాడుతూ.. గతంలో బాధితులు చెక్కులకోసం సంవత్సరాలు ఎదురు చూసేవారని,ఎమ్మెల్లే. పైడి రాకేష్ రెడ్డి సహకారముతో దరకాస్తు చేసుకొన్నా నెలరోజులకే అందుతున్నాయని అన్నారు. బాధితులు ఎమ్మెల్లె కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మతసామరస్యానికి ప్రతీకగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్

### నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు

### అలరించిన క్రిస్మస్ క్యారల్స్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్





కుల మతాలకు అతీతంగా సర్వ మతాలను ఏకం చేస్తూ ప్రతి సంవత్సరం నిర్వహించే వివిధ సంస్కృతి సంప్రదాయాలను ఆచరిస్తూ వైభవంగా వేడుకలు జరుపు కోవడంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ప్రతీకగా నిలుస్తుందని నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు అన్నారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రేమ, శాంతి, సమాధానాలు ప్రతి ఒక్కరి మధ్య కలిగి ఉండాలని యేసుక్రీస్తు జనన విశిష్టతను చాటి చెప్పున్న ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. యేసుక్రీస్తు బోధనలు, ఆయన చూపిన శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, సహనమనేవీ ఎప్పటికీ అనుసరణీయమని అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లాలో క్రైస్తవులకు సపోజ్ క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రంలో సెక్యులర్ (మత సంబంధం లేని) ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు.మతసామరస్యాన్ని కాపాడుకుంటూ పరిపాలన పారదర్శకంగా, ప్రజాస్వామికంగా తెలంగాణ రాష్ట్రంలో సాగుతుందని చెప్పారు. క్రైస్తవ సోదరులు సంతోషంతో, ఆనందోత్సహాలతో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలనీ, క్రీస్తు మార్గాన్ని అనుసరించి సమాజ అభివృద్ధి కోసం అందరు పాటుపడాలని సూచించారు. క్రీస్తు బోధనలు ఆచరణీయమని ఆయన మార్గం అనుసరణీయమని పేర్కొన్నారు. అంతకుముందు స్థానిక సీఎస్ఐ చర్చ్ సహాయక గురువు రెవరెండ్ బి. ప్రకాష్ యేసుక్రీస్తు జనన విశిష్టతను, క్రిస్మస్ పండుగ విశిష్టతను బోధించారు. ఇందులో భాగంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల రామకృష్ణ, బైర శేఖర్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ప్రెస్ క్లబ్ లో సపోజ్ క్రిస్మస్ వేడుకలు జరపడం చాలా ఆనందంగా ఉందన్నారు. కుల, మతాలకతీతంగా అన్ని పండగలను ప్రతి సంవత్సరం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆనవాయితీగా నిర్వహిస్తున్నామన్నారు. నిజామాబ్ద్ సిఎస్ఐ చర్చి నుంచి రెవరెండ్ ప్రకాష్, తెలంగాణ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు జకర్యా ఆనంద్, ప్రధాన కార్యదర్శి దానియల్, కోశాధికారి జాన్ బనియన్, సపోజ్ క్రిస్మస్ వేడుకల సందర్భంగా తమ సంఘం తరపున కృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. సిఎస్ ఐ చర్చ్ యూత్ కోయర్ బృందం ఆధ్వర్యంలో క్రిస్మస్ క్యారల్స్ ఆలపించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన నుడా చైర్మన్ కేశ వేణు తో పాటు పాస్టర్లు, జర్నలిస్టులు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో అతిథులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి సందీప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు అంజి, జయపాల్, సిరిగాద సాయి ప్రసాద్, గోవిందరాజు, కొట్టూరు శ్రీనివాస్, కొట్టూరు సుదర్శన్, జర్నలిస్టులు సదానంద్, చింతల గంగదాస్, రవి, అనంద్ పాల్, పబ్బ భూమేష్, వాగ్మరి సుభాష్, గుండాజి శ్రీనివాస్, నరేందర్, రాజేశ్వర్, రాజ్ కుమార్, రాజు, జాక్సన్, మల్లెపూల నవీన్, వెంకటేష్, రమేష్, సిఎస్ఐ చర్చ్ కోయర్ బృందం సభ్యులు ప్రసన్న కుమార్ బాబ్జి, ఐజయ్య ప్రదీప్, జయనంద్ ప్రిస్లీ, సైమన్, రంజిత్ పాల్, స్టెల్లాన్, జూడ చంటి, సెల్సీ, ఫెన్ని, పాల్గొన్నారు.

## మాతాశిశు సంరక్షణ, క్రిటికల్ కేర్ యూనిట్‌ను సందర్శించిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన మాతాశిశు సంరక్షణ (ఎంసీహెచ్), క్రిటికల్ కేర్ యూనిట్ లతో కూడిన భవన సముదాయాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం సందర్శించారు. సుమారు 38.75 కోట్ల రూపాయలను వెచ్చిస్తూ అన్ని హంగులతో అందు బాటులోకి తెచ్చిన ఎంసీహెచ్, క్రిటికల్ కేర్ యూనిట్ లను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ ఈ నెల 22న లాంఛనంగా ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఎంసీహెచ్ భవన సముదాయాన్ని శుక్రవారం సందర్శించి ప్రారంభోత్సవ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జీ౦4 అంతస్థులతో కూడిన ఈ భవన సముదాయంలో అందు బాటులోకి తెస్తున్న వివిధ విభాగాలను సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వివిధ అంతస్థులలో నెలకొల్పిన ఆయా విభాగాలకు సంబంధించిన వివరాలు స్పష్టంగా తెలిసేలా బోర్డులను ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. భవన సముదాయం లోపల, బయట పరిసర ప్రాంతాలలో ఎక్కడ కూడా చెత్తాచెదారం లేకుండా చక్కగా శుభ్రం చేయించాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ, జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, ఇంజనీరింగ్ విభాగం అధికారి ప్రవీణ్, వైద్యాధికారులు ఉన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల అర్ధనగ్న ప్రదర్శన

### 14వ రోజుకు చేరిన సమ్మె



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిజామాబాద్ ఆధ్వర్యంలో 14వ రోజు సమ్మెలో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు రాజు, భూపెందర్ మాట్లాడుతూ తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కొరకు 14 రోజులుగా నిరసనలు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవట్లేదని, ఇకనైనా తమ న్యాయపరమైన డిమాండ్ అయినా రెగ్యులరైజేషన్ సత్వరమే చేయాలని కోరారు. 20 సంవత్సరాలుగా విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్షలో అతి తక్కువ వేతనాలతో వెట్టి చాకిరీ చేస్తూ విద్యాశాఖను సర్వతోముకాభివృద్ధికి తీసుకెళ్తూ కష్టపడుతున్న కనిస వేతనాలు లేక వీరి కుటుంబాలు ఆపసోపాలు పడుతున్నారనీ మా సమస్య పరిష్కారం కోసం ఒక 14 రోజులుగా సమ్మె చేస్తూన్న పట్టించుకోకుండా, ప్రభుత్వా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై పరిష్కారం చూపుతామని చెప్తూ సాత్సారం చేస్తూ సమగ్ర శిక్షా ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తున్నారని తెలియజేస్తూ ఈ దీక్షలకు సంఘీభావం తెలుపడానికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్యానంద్, ప్రధాన కార్యదర్శి రమేష్ సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, మహిళా అధ్యక్షురాలు గంగామణి, నాయకులు ప్రకాష్, అప్సర్, రవి కిరణ్, జాన్ సత్యపాల్ గంగాధర్, ప్రభు, రమేష్, రాణి, సుప్రజా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా 'క్రిస్మస్' వేడుకలు

### క్రిస్మస్ విశిష్టతను బోధించిన రెవరెండ్ జార్జ్



టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ కల్చరల్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవన్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిఎన్జీవో ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ అధ్యక్షతన, టీఎన్జీవో జిల్లా కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటుచేసిన "గ్రాండ్ క్రిస్మస్ వేడుకల" కార్యక్రమానికి స్థానిక సీఎస్ఐ ప్రెస్బీటర్ ఇంచార్జ్ పాస్టర్ రెవరెంట్ సిహెచ్ జార్జ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. కుల మతాలకు అతీతంగా టీఎన్జీవోస్ ఉద్యోగ సంఘంలో మత సామరస్యాన్ని పెంపొందించే కార్యక్రమాలు చేపట్టి ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందించడానికి నిర్వహిస్తున్న కార్యక్రమాలకు గాను అభినందించారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరికి పేరుపేరున క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం జిల్లా అధ్యక్షుడు సుమన్ కుమార్ మాట్లాడుతూ. టీఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు మా ఆహ్వానాన్ని మన్నించి, విచ్చేసిన పాస్టర్ జార్జ్, క్రైస్తవ మత పెద్దలను, క్రైస్తవ ఉద్యోగ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహాధ్యక్షుడు పెద్దోళ్ల నాగరాజు, చిట్టి నారాయణ రెడ్డి, కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, అర్బన్ యూనిట్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, జాకీర్ హుస్సేన్, మారుతి, జిల్లా కార్యవర్గ సభ్యులు, జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, మాణిక్యం, ప్రకాష్, వివిధ శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, క్లాస్ ఫోర్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, క్రిస్టియన్ మైనార్టీ ఉద్యోగ సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

## సర్వేలు బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణ పురం మండల పరిధిలోని సర్వేలు గురుకుల పాఠశాలలో రాగి జావపడి గాయపడ్డ బోయ ఇందిరమ్మ కుటుంబాన్ని భారతీయ జనతా పార్టీ సర్వేలు గ్రామ శాఖ ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్ పరమర్శించి రూ. 5000ల ఆర్థిక సహాయ చెయ్యడం జరిగింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని గాయపడ్డ మహిళకు మెరుగైన వైద్యం అందించాలని తగు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కిసాన్ మోర్చ ఉప అధ్యక్షుడు భాస్కర నరసింహ, మండల కార్యదర్శి బుసా శ్రీనివాస్ గుప్త ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి గంజి సునీల్, బూత్ అధ్యక్షుడు పసుల రాజు నాయకులు గుండె మల్లేష్ యాదవ్ చర్ల శంకర్ బోయ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ , మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి శుక్రవారం పిఆర్ గార్డెన్ లో రుద్రంగి గంగాధర్ వారి పిల్లల పుట్టుపంచల వేడుకల్లో పాల్గొనడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్నాయకులు శంకర్ గౌడ్ హనుమాజీపేట్ వారి కుమార్తె వివాహం మీనా గార్డెన్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. బీర్కూర్ మండల్ అన్నారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సాయిలు పిల్లల ఫంక్షన్ అన్నారంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధప్ప కుమారుడి వివాహం చించెల్లిగ్రామంబీర్కూరు మండలం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య గణేష్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత బాలకృష్ణ గుప్తా, డిసిసిబి జిల్లా డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు పటాన్ అంజత్ ఖాన్, పట్లోళ్ల దేవేందర్ రెడ్డి (ఉద్యమ ఫోరం బాన్సువాడ డివిజన్ ప్రధాన సలహాదారు), నసురుల్లాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందుపటేల్ ,మున్సిపల్కార్పొరేటర్ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు భాను గౌడ్ జిల్లా ఫిషరీ స్పైర్మన్గాదే సత్యం, మైనార్టీ సీనియర్నాయకులు యూనిస్,అక్బర్,లాయక్ ,మాజీస దర్మహబూబ్ మజీద్ సెక్రెటరీ సయ్యద్ మంజూరు,నరేష్రాథోడ్,కొయ్యగుట్టమాజీ ఉప సర్పం చ్తారు నాయక్ ముఖ్య కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

## వైద్యసిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించాలి



బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో...



ఎడపల్లి - టైమ్స్ ఆఫ్ వార్త

ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు,సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉండి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వికాస్ మహాతో మాట్లాడుతూ... ఎడపల్లి పిహెచ్సి పరిధిలో సీజనల్ వ్యాధుల సమయంలో కొంత ఇబ్బంది అవుతుందని, మిగతా విషయాల్లో ఆస్పత్రి పనితీరు బాగుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య వైద్య సిబ్బంది పేదలకు వైద్య సహాయం అందించాలని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందు బాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సిబ్బంది నడుచుకోవాలని అన్నారు. సమయపాలన పాటిస్తూ పేద ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నిర్వహణ కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఆస్పత్రిలో ఆయుష్ సేవలు కూడా మెరుగుపడాలని సూచించారు. అనంతరం సబ్ కలెక్టర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల ఇంటింటి సర్వేను పరిశీలించారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులకు అనుగుణంగా ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఆప్ వినియోగంలోకి వచ్చి నందున సర్వే పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమకు తెలపాలని అధికారులను ఆదేశించారు. సర్వేను మరింత వేగవంతం చేయాలని అన్నారు. సబ్ కలెక్టర్ వెంట ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీఓ మన్మోహన్ శాస్త్రి, వైద్యా ధికారులు శాహిస్తాఫిర్దోస్, వెంకటేష్,కార్యదర్శి నాగరాజు గౌడ్, సిబ్బంది ఉన్నారు

## సింగరేణి ఏరియా ఆసుపత్రి సిఐటియు పిట్ కార్యదర్శిగా శ్రీకాంత్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు)పిట్ కార్యదర్శిగా పసుపునూరి శ్రీకాంత్ ను నియమించడం జరిగిందని యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి తెలిపారు. ఈ మేరకు నియామక ఉత్వరులను శుక్రవారం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు ఆసుపత్రి అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, ఏరియా ఆసుపత్రి సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. కార్మికుల సొంతింటి కల, పెర్క్స్ పై ఐటి మాఫీ పోరాటంలో తన వంతు భాగస్వామ్యాన్ని కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు రామగిరి రామస్వామి, నాయకులు వడ్లకొండ ఐలయ్య, లింగాల రమేష్, అలవాల సంజీవ్, వార్డ్ అసిస్టెంట్ సిబ్బంది పాల్గొన్నారు

## కేంద్రం రైతు సంఘాలతో చర్చలు జరపాలి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




కేంద్రం వెంటనే అన్నీ రైతుల సంఘాలతో చర్చలు జరపాలని అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. సమ్యుక్త కిషన్ మోడ్ ఎస్కేయం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం ఎడపల్లి మండలం జమ్లం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ. జిల్లా కేంద్రాలలో 23వ తేదీన నిరసనలు తెలుపాలన్నారు. రైతు నాయకుడు 21వ రోజు జగజీత్ సింగ్ దళవాల్ నుంచి ఆమహరణ నిరాహార దీక్ష చేస్తున్నారని,ఆయన ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వము తక్షణము అన్ని రైతు సంఘాలతో చర్చలకు పిలవాలన్నారు. రైతు కార్మిక సంఘాలతో తక్షణం చర్చ జరపాలని,పంజాబ్లో రైతుల పోరాటంపై అణిచివేతకు ముగింపు పలకాలని కోరారు. గ్రేటర్ ఓనియాల్లో జైల్లో ఉన్న రైతు నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లు రైతుల గ్యారెంటీ అన్ని పంటలకు చట్టం తీసుకు రావాలన్నారు. మూడు నల్ల చట్టాలను వెనుకకు తీసుకోవాలని,రైతులు 57 సంవత్సరాల నిండిన వారందరికీ 4వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలన్నారు. రైతులు, మేధావులు విద్యార్థులు వ్యవసాయ కూలీలు ఈ నెల 23న చేపట్టబోయే నిరసనలో పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు. ఈ సమావేశంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్, కాశరవి, శ్రీపతి మల్లేష్, కొంగ్రా లక్ష్మణ్, నాగయ్య, సాయిలు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
21-12-2024


# కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంల రాత పరీక్షలను రద్దు చేయాలని హాల్ టికెట్లు దగ్ధం

**కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వ్రాత పరీక్ష లేకుండా రెగ్యులరైజ్ చేయాలి**

**సిటిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులైన ఏఎన్ఎం లకు రాత పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చౌక్ లో హాల్ టికెట్లను దగ్ధం చేశారు చేశారు. ధర్నా చౌక్ లో 48 గంటల నిరసన సిఐటియు ఆధ్వర్యంలో రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ పాల్గొని వైద్య ఆరోగ్య శాఖలో 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న కనీస వేతనం ఇవ్వకుండా ఉద్యోగులను ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదని, అన్ని రకాల అర్హతలు ఉన్నప్పటికీ వీరిని రెగ్యులర్ చేయకపోవడం విడ్డూరంగా ఉందని తెలిపారు. 17-12-24 వ తేదీన డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ హైదరాబాద్ నందుగా ఉన్న వందలాదిమంది ఉద్యోగులు ధర్నా నిర్వహించి నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాలేదన్నారు. నిరవధిక దీక్షలు రెండో రోజు కొనసాగుతుందని, కావున రాత పరీక్ష మినహాయించి రెగ్యులర్ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. వైద్య ఆరోగ్య కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు 23 సంవత్సరాలుగా సమస్యల పరిష్కారానికి వివిధ రూపాలలో ఆందోళన పోరాటాలు నిరవధిక సమ్మెలు చేసిన ప్రభుత్వం నేటికీ రెగ్యులర్ చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో సమ్మె సందర్భంగా న్యాయమైన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 2న ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసిందని,ఈ కమిటీ ఏఎన్ఎంలతో చర్చించి సమగ్రంగా నివేదికను ప్రభుత్వానికి ఇవ్వాలని ఉన్న ఆ కమిటీ రిపోర్టు లేకుండా రాత పరీక్ష తేదీ ప్రకటించడం వెనకాల ఉన్న అంతర్యామేమి టని అన్నారు. రాత పరీక్షను వాయిదా వేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న 6,500 మంది ఏఎన్ఎంలు డిమాండ్ చేస్తున్నారని, అందులో భాగంగానే జిల్లా ముందు 48 గంటల నిరసన జరుగుతుందని అన్నారు. రాత పరీక్షను రద్దు చేయకుంటే రెగ్యులర్ వెంటనే అమలు చేయకుంటే ఈ పోరాటాలను ఉ ధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గంగా జమున, ప్రమీల, విక్టోరియా, సావిత్రి, సుమలత, పద్మ, విజయలక్ష్మి, సంతోషి, తదితరులు పాల్గొన్నారు.

# హాల్ టికెట్స్ కాల్చివేసి నిరసన.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



కాంట్రాక్ట్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని తెలంగాణ ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా 48 నిరవధిక సమ్మె పిలుపులో భాగంగా రెండవ రోజు హాల్ టికెట్స్ కాల్చివేసి నిరసన తెలియ జేశారు రెండవ ఏఎన్ఎం జనాభా ప్రాతిపదికన పోస్టులను పెంచి గతంలో ఇచ్చిన మాట ప్రకారం పరీక్షతో సంబంధం లేకుండా రెగ్యులర్ చేయాలని వివిధ యూనియన్ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్1 ఐఎఫ్టీయూసీ వి కృష్ణారావు సెక్రెటరీ ఎన్ సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కార్యదర్శి జ్యోతి రత్న, సిఐటియు యూనియన్ జిల్లా అధ్యక్షులు బి వేణుగోపాల్, సెక్రటరీ కొండల్ ,ఏఎన్ఎం అసోసియేషన్ జిల్లా సభ్యులు విజయ్ కుమారి, అబేధా, సంధ్య, నాగమణి, ప్రమీల రాణి, తిరుపతమ్మ, ఇందిరా తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# తుంగతుర్తి మండల కేంద్రంలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అణిచిత వాక్యాలను ఖండిస్తూ తుంగతుర్తి కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో అమిత్ షా గారి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు గారు మాట్లాడుతూ అమిత్ షా గారి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించి, కేంద్ర హోమ్ శాఖ మంత్రి దళిత సామాజిక వర్గాలకు బహిరంగ క్షమాపణ చెప్పి,వారి మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం కల్పించినటువంటి చట్టసభలో ఉంటూ అంబేద్కర్ గారి పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటునీ ఉన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంకూరి రమేష్, యూత్ కాంగ్రెస్ తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు బొంకూరి రంజిత్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి కొండగడుపుల నవీన్, సింగిల్ విండో డైరెక్టర్ యాకన్న, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దబోయిన అజయ్, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ ముత్యాల వెంకన్న, బత్తుల జలంధర్, అక్కినపల్లి రాములు, బొంకూరి నాగయ్య, బొంకూరి రవి, మరికంటి అశోక్, బొంకూరి వెంకన్న, చింతకుంట్ల విటల్,దంతాలపల్లి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# నాగులవంచ గ్రామంలో పిచ్చికుక్క వీరంగం

**7 మందికి తీవ్ర గాయాలు..**

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో పిచ్చికుక్క వీరంగం సృష్టించింది.శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో కుక్క దాడిలో పలువురికి తీవ్ర గాయాల య్యాయి.గాయపడ్డ వారిని స్థానిక ఆర్ఎంపి దగ్గరకు తీసుకువెళ్లారు. నాగులవంచ గ్రామంలో చాలా కాలంగా కుక్కలు తరచూ దాడి చేస్తూ పలువురిని గాయపరుస్తున్నా యని స్థానికులు తెలిపారు. వివరాల్లోకెళ్తే నాగులవంచ గ్రామంలో శుక్రవారం ఉదయం ఇంటిముందు ముగ్గు వేస్తున్న దేశబోయిన వీరలక్ష్మి 45 పై ఓ పిచ్చికుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. మళ్లీ అదే కుక్క మరో 7 మందిని కరవడంతో స్థానిక ఆర్ఎంపి దగ్గరికి తీసుకెళ్లగా గాయాలు ఎక్కువగా ఉండటంతో ఆర్ఎంపీ డాక్టర్ ప్రథమ చికిత్స కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించారు. గ్రామంలో కుక్కలబెడద చాలా ఎక్కువగా మారిందని క్షణక్షణం తమ ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని ఉంటున్నామని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా పంచాయతీ ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి పిచ్చి కుక్కల బారి నుండి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

# సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు

**రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ ఛైర్మెన్ కాసుల బాలరాజు..**




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

హైదరాబాదులోని ఆచార్య ఎన్జీరంగావ్యవసాయవిశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశం వేడుకల్లో పాల్గొన్న పీఎస్ఆర్, కేబిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



హైదరాబాద్ లో కూకట్ పల్లి లో దుఃశెట్టి సురేష్ నూతన గృహ ప్రవేశంలో శుక్రవారం పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాల్ రాజ్ తో పాటు దూశెట్టి సురేష్ కుటుంబ సభ్యులు,తదితరులు,పాల్గొన్నారు.

# బాల సాహితీవేత్త సయ్యద్ షఫీకి ఘన సన్మానం





**రావినూతల పాఠశాలలో బాల సాహిత్య కార్యాశాల**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీసి బాలసాహితీవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కథా కార్యశాల ఉపయోగపడుతుందని బాలసాహితీవేత్త సయ్యద్ షఫీ పేర్కొన్నారు. రావినూతల ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కథాకార్యశాలకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారి పుల్లయ్య వ్యవహరించగా, పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని మద్దినేని జ్యోతి సంధానకర్తగా వ్యవహరించగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సహకారం అందించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సయ్యద్ షఫీ ని పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాలలోని వంద మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ"విద్యార్థులు ఈ కార్యశాలలో నేర్చుకునే విషయాలని అవగాహన చేసుకుని రచనలు చేసినట్లయితే సత్ప్రవర్తన కలిగి ఉత్తమ విద్యార్థులుగా ఎదుగుతారని సాహిత్యం చదవటం రాయటం ద్వారా మానసిక వికాసం కలుగుతుందని,సమాజాన్ని అవగాహన చేసుకో గలుగుతారని. కనుక ప్రతి విద్యార్థి చదవడం- రాయడం అనే అంశాన్ని తప్పక అనుసరించాలని అన్నారు. నేటి బాల సాహితీవేత్తలే రేపటి సాహితీవేత్తలై వ్యవస్థకు మార్గ దర్శకులు అవుతారు"అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెద్ద కొడప్గల్ బాలురవసతి గృహ హెచ్‌డబ్ల్యుఓను విధుల్లో నుంచి తొలగించాలి

**సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ని కోరుతూవిద్యార్థి సంఘం నాయకులు**

**మవురం శ్రీకాంత్ డిమాండ్..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ నియోజకవర్గ పెద్ద కోడాప్గల్ మండల పరిధిలోగల ప్రభుత్వ షెడ్యూల్ కులాల అభివృద్ధి నిన్న రాత్రి గురువారం రోజున బాలుర వసతి గృహంలో భోజనం చేసిన ఇద్దరు విద్యార్థుల అస్వస్థతకు కారణమైన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ను విధుల్లో నుంచి తొలగించాలని బాన్సువాడ సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ ని తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు విద్యార్థి సంఘం నాయకులు మావురం శ్రీకాంత్వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఓ పత్రిక ప్రకటనతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు వసతి గృహాలను సందర్శిస్తున్నప్పటికీ, ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచినప్పటికీ, బాధ్యతారహితంగా మెనూ పాటించని నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తున్న హెచ్ డబ్ల్యు ఓ లను జిల్లా అధికారులు పూర్తి బాధ్యతతో పర్యవేక్షించాలని జిల్లా అధికారులను విద్యార్థి సంఘం నాయకులు మావూరం శ్రీకాంత్ కోరుతూ విద్యార్థుల ఉన్నత చదువు కోసం బడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వం ఎంతో శ్రమిస్తుందని ప్రభుత్వ అధికారులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని తన ఆవేదనను వ్యక్తం చేశారు.

# సమగ్ర సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్లు ఇవ్వాలి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల తాసిల్దార్కి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చింతకాని మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి విజయవంతం చేసి ఉపాధ్యాయులందరికీ కూడా సకాలంలో ఎన్యుమరేషన్ సంబంధించిన అమౌంట్ విడుదల చేయాలని మరియు పాల్గొన్న ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్లు అందజేయాలని టిఎస్ యుటిఎఫ్ చింతకాని మండల శాఖ ప్రధాన కార్యదర్శి తోటకూరి శ్రీనివాసరావు,యు. నాగేశ్వరావు వినతి పత్రం అందజేశారు.

# డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్‌లో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అరవై సంవత్సరాలు ( డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్- 1964-2024) పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న వజ్రోత్సవ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,స్థానిక శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్ ,అగ్రికల్చర్ కమిషన్ చైర్మన్ కోదండా రెడ్డి ,ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చెన్నారెడ్డి తో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యాలయం ఉన్నతాధికారులు, సిబ్బంది, సంబంధిత నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# కేంద్ర హెూం మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలి

**మాల మహానాడు ఆధ్వర్యంలో కేంద్రమంత్రి అమీషా దిష్టిబొమ్మ దహనం**

**- మాల మహానాడు మండల అధ్యక్షుడు బడుగు శంకర్**

చంద్రుగొండ టైమ్స్ ఆఫ్ వార్త



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం చంద్రుగొండ మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో కేంద్రమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షుడు బడుగు శంకర్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి పదవిని అధిరోహించిన మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగం సృష్టికర్త బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలు సమర్థనీయం కాదని. ఇలాంటి వ్యాఖ్యలు వెనుకకు తీసుకుని యావత్ జాతికి క్షమాపణ చెప్పాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రధానమంత్రి మోడీ వెంటనే అమిత్ షాను మంత్రి పదవి నుంచి భర్త చేయాలన్నారు. చట్టసభల్లో సమస్యలపై మాట్లాడకుండా వారి మనసులో ఉన్న మనువాద భావాలను చట్టసభల్లో రుద్దటం కోసం ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భారత దేశం లౌకిక దేశం తాడితులు, పీడితులు, అల్ప సంఖ్యాక వర్గాల మైనార్టీలు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, మహిళా హక్కుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విమర్శిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాసరి రామారావు, బడుగు రాములు, బేతి నాగబాబు, బడుగు గణేష్, దాసరి క్రాంతి, బేతి వంశీకృష్ణ, బడుగు అఖిల్, బేతి దాస్, ఆటో యూనియన్ నాయకులు అన్వర్ హుస్సేన్, పిచ్చయ్య, రాంబాబు, నరసింహారావు, బర్ల నరసింహ, పుల్లయ్య శాంతారావు బాబు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
21-12-2024


# తండ్రిని కోల్పోయిన పేద విద్యార్థికి వ్యాక్ ఫౌండేషన్ చేయూత

**ఆర్థిక సహాయం అందజేసిన**
**డాక్టర్ వన్నాల వెంకటరమణ**



వరంగల్,20డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:
తండ్రిని కోల్పోయిన పేద విద్యార్థికి వ్యాక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ వన్నాల వెంకటరమణ చేయూత నందించారు. వరంగల్ నగరానికి చెందిన మార్గం సత్యం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురై తన కుమారుడు మార్గం చరణ్ పాఠశాల ఫీజు కొరకై సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ను సంప్రదించారు. తన తల్లితో సహా మేనమామ ఇంటి వద్ద కేసముద్రంలో నివాసం ఉంటున్న విషయం తెలుసుకొని మనసు చలించిన వ్యాక్ సమైక్య ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ విద్యార్థి చదువుల నిమిత్తం పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి ఉన్నత చదువుల్లో ఉత్తమమైన ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. డాక్టర్ వన్నాల వెంకటరమణ, సోదరుడు డాక్టర్ వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ద్వారా సుమారు 600 పై చిలుకు కుటుంబాలకు నెలకు 10 కిలోల బియ్యం, పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, వారి కంటి చూపు కొరకు ఆపరేషన్లు చేయించడం జరిగిందన్నారు. అంతే కాకుండా తల్లి దండ్రులను కోల్పోయిన అనాథ పిల్లల చదువుల కొరకు ఆర్థిక సాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని డాక్టర్ వన్నాల వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి భాగం హరిశంకర్, జిల్లా కార్యదర్శి గడల కుమార్, భారతీయ జనతా పార్టీ యువ మోర్చా నాయకులు అపురూప సాయి, తిలక్, చిలువేరు లక్ష్మణ్, నాగవల్లి మధు పాల్గొన్నారు.

## దేశాయి పేట్ గ్రామంలో రెండు దూడలను జన్మనిచ్చిన ఆవు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:
బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయి పేట్ గ్రామానికి చెందిన రైతు గాండ్ల సాయిలు చెందిన ఆవు రెండు దూడలను జన్మనిచ్చింది.ఈ ఆవు జన్మనించడంతో గ్రామస్తులు తిలకించడానికి తండో పదండాలుగా వస్తున్నారు.ఈ గ్రామంలో ఈ ఆవురెండు దూడలను జన్మనించడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది.ఈ ఆవు రెండు దూడలను జన్మనించడంతో రైతు ఆనందం వ్యక్తం చేస్తున్నా రూ. గోపాల మిత్రలు. రాములు. నేల కంటి గంగాధర్ లు వచ్చి ఆవుకు డిలివరీ చేశారు.

## తెలంగాణ సమగ్ర శిక్ష అబియన్ ఉద్యోగస్తులును రెగ్యులరైజ్ చేయాలి

**చందూరి హన్మాండ్లు బీజేపీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**



టైమ్స్ ఆఫ్ వార్త బాన్సువాడ:
కాంగ్రెస్ ప్రభుత్వం టి ఎస్ ఎస్ ఏ చిన్న హామీలను నిలబెట్టుకోవాలి టి ఎస్ ఎస్ ఏ ఉద్యోగస్తులు సెప్టెంబర్ 13 2023 నాడు హనుమకొండ ఉన్నటువంటి ఏకశిలా పార్కులో నిర్వహించిన సమావేశంలోఇప్పుడున్నటువంటి సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని టి ఎస్ ఎస్ సి ఉద్యోగస్తులను రెగ్యులరైజ్ చేస్తామని, మీ సమస్యలన్నీ నాకు పూర్తిగా అవగాహన ఉన్నాయి. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నెల రోజుల్లో మిమ్మల్ని పిలిచి చాయ్ తాగినంత సమయంలో జీవో ఇచ్చి, న్యాయమైన డిమాండ్లు నెరవేరుస్తామని చెప్పి, సంవత్సర కాలం గడుస్తున్న వారి డిమాండ్లు నెరవేర్చకపోవడం చాలా బాధాకరం. టి ఎస్ ఎస్ ఏ ఉద్యోగస్తులు రాష్ట్రవ్యాప్తంగా సుమారు ₹20,000 కు పైగా ఉద్యోగులుఉన్నారు. గత 15 సంవత్సరాల నుంచి విద్యాశాఖకు సేవలు అందిస్తున్నారు. కానీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదు. ఇప్పుడున్న పరిస్థితులలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే పరిస్థితి కూడా మాకు లేదు. రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేస్తామన్న హామీ నిలబెట్టుకోవాలి. అదేవిధంగా టి ఎస్ ఎస్ సి ఉద్యోగస్తులను విద్యాశాఖలో విలీనం చేయాలి, వీరిని రెగ్యులరైజ్ చేసి పే స్కేల్ తీసుకెళ్లి ఇవ్వాలని వారి బాధను వ్యక్తం చేస్తున్నారు. గతసంవత్సర కాలంలో శాంతియుతంగా ఇంద్ర పార్క్ వద్ద ధర్నా, అసెంబ్లీముట్టడి వంటికార్యక్రమాలద్వారానిరసనలు చేపట్టేమని కానీ ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీ ప్రకారం మా న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతున్నాము.

## బాన్సువాడ ఆటో యూనియన్ నాయకుల ముందస్తు అరెస్ట్...



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:
తెలంగాణ రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేయడానికి బారాస రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం ఆటో కార్మికులతో చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడం జరిగింది. బాన్సువాడ నుండి ఆటో యూనియన్ నాయకులు హైదరాబాద్కు బయలుదేరి వెళ్లకుండా ముందస్తుగానే ఉదయం 4 గంటలకు వారిని అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా బాన్సువాడ ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆటో కార్మికుల న్యాయపరమైన సమస్యలపై పోరాటం చేయడానికి తెలంగాణ రాష్ట్రంలో హక్కు లేదా అనే ప్రశ్నించారు? న్యాయపరమైన అంశాలను పరిష్కరించాలని కోరితే అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధించి నిరసన కార్యక్రమాన్ని అడ్డుకోవడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఆటో కార్మికుల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఆటో యూనియన్ ప్రతినిధులు భూషణ్, ఆటో కమ్మరి ఆగమయ్య, దత్తు స్వామి, మౌలా, తదితరులు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్**



చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త
ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అధికారులు పగడ్బందీగా నిర్వహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ఆదేశించారు. శుక్రవారం తిప్పనపల్లి రెవిన్యూ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆన్ లైన్ ద్వారా నమోదు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి ఇందిరమ్మ ఇళ్ల ఆన్ లైన్ సర్వే ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. సర్వేలో పాల్గొంటున్న అధికారులు ఎలాంటి తప్పులు లేకుండా సర్వేను పగడ్బందీగా నిర్వహించాలన్నారు. చంద్రుగొండ మండల వ్యాప్తంగా 9048 మంది ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. వాటిలో ఇప్పటివరకు 3100 మంది దరఖాస్తులను అధికారులు అన్ లైన్ సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు.ఈ నెల 31వ తేదీ లోపు ఇందిరమ్మ ఇళ్ల సర్వే 100 శాతం పూర్తవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎస్కే అక్బర్ బాబా, సీనియర్ అసిస్టెంట్ రఘు, సర్వేయర్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన టేకు కలప స్వాధీనం



**కలప విలువ సుమారు 4 లక్షలు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-
జిల్లాలో అక్రమంగా నిల్వ ఉంచిన టేకు కలపను శుక్రవారం అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్న సంఘటన కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే జిల్లాలోని నస్పూర్ పరిధిలో భవాని ఇండస్ట్రీస్ పేపర్ ప్లేట్ల తయారీ కంపెనీలో అక్రమంగా నిలువ ఉంచిన కలపను విశ్వసనీయ సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు, అటవీశాఖ విజిలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు సంయుక్తంగా కంపెనీ పై దాడి చేసి, కలపను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అటవీ శాఖ రేంజ్ అధికారి(విజిలెన్స్) నరేందర్, మంచిర్యాల రేంజర్ అధికారి రత్నాకర్, రేంజర్ అధికారిని (ఫ్లయింగ్ స్క్వాడ్) అధికారిని రమాదేవి లు మాట్లాడుతూ, సజ్జనపు జగదీష్ అనే కార్పెంటర్ మంచిర్యాల పరిసర ప్రాంతంలో అక్రమ కలపను తీసుకువచ్చి, అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్నాడని తెలిపారు. అటవీ శాఖ, విజిలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిఘా ఉంచి, నస్పూర్ లోని భవాని ఇండస్ట్రీస్ పేపర్ ప్లేట్ల తయారీ కంపెనీలో అక్రమంగా నిల్వ ఉంచిన టేకు కలపను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. జగదీష్, కంపెనీ యజమాని రాకేష్ ఇరువురు పరారైయ్యారన్నారు. సుమారు 50 పైగా దుంగలను స్వాధీనం చేసుకోగా, వాటి విలువ సుమారు 4 లక్షల రూపాయల వరకు ఉంటుందని. ఈ సందర్భంగా కంపెనీలో ఉన్న సిసి టీవీ ఫుట్టేజిని సైతం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు నిర్వహించి, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్వాధీనం చేసుకున్న కలపను జన్నారం లోని అటవీ శాఖ కలప డిపోకు తరలిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి సిబ్బంది అబ్దుల్ అజార్, ఫ్లయింగ్ స్క్వాడ్ ఎఫ్ఎస్ఓ రవి, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నన్నపనేని వ్యాఖ్యలు విడ్డూరం

**మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ భూమి పూజలో పాల్గొనడం**
**కాశిబుగ్గ ప్రజలకు దుర్దినం**
**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ**



వరంగల్ తూర్పు,20డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:
మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ గురువారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడడం విడ్డూరంగా వుందని, సామెతలు,పొడుపు కథలు బ్రహ్మాండంగా ఉన్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకట రమణ అన్నారు.శుక్రవారం వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ అజంజాహి మిల్ కార్మికుల యూనియన్ బిల్డింగ్ ఇంటి నంబర్ ను మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మేయర్ గా ఉన్న సమయంలోనే రద్దు చేయించాడని, మాంగళ్య షాపింగ్ మాల్ కు మధ్యవర్తిగా వ్యవహరించింది కూడా ఆయనే అని ఆరోపించారు.ఆయన మేయర్ గా వున్న సమయంలోనే కార్పొరేషన్ కార్యాలయం నుండి కార్మికుల యూనియన్ బిల్డింగ్ పత్రాలు మాయమయ్యాయని ఆరోపించారు. అజంజాహి మిల్స్ యూనియన్ ఎంవీఆర్ఎస్ కార్యకలాపాలను పోలీసులను అడ్డుకొని యూనియన్ ను విచ్చినం చేయడానికి కుట్ర చేసింది మాజీ ఎమ్మెల్యే, మాజీ మేయర్ నరేందర్ పుష్ప1 గా వ్యవహరించిచారని,పుష్ప2 గా మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళీ వ్యవహరించి, జిల్లా లీగల్ సెల్ అథారిటీలో కేసును రాజీ కుదిర్చింది పుష్ప1 అని అన్నారు. లీగల్ సెల్ అథారిటీ 2024 ఆగష్టు లోనే రాజీ కుదిర్చింది, కాసం షాపింగ్ మాల్ యజమాని మోకా మీదకు వచ్చారని, కొండా మురళీ భూమి పూజ చేయడానికి రావడంతో కాశీబుగ్గ ప్రజలకు, కార్మిక లోకానికి అదొక దుర్దినమని అన్నారు. మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ కారణంగానే అజంజాహి మిల్ యూనియన్ కార్మికులు గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలి

**వర్ధన్నపేటలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేసిన మాల మహానాడు నేతలు**



వర్ధన్నపేట,20డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:
కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం సహా ప్రపంచ దేశాలు ఎంతగానో గౌరవించే అంబేద్కర్ పట్ల అమిత్ షా అగౌరవ పరిచే విధంగా ప్రస్తావించడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. దేశ ప్రధాని, బీజేపీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా బేషరతుగా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడంతో పాటు, అంబేద్కర్ వాదులకు, దళిత సంఘాల నేతలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు బెజ్జం పాపారావు, బంగారు సదానందం, రవి, బందెల ప్రవీణ్, బొగ్గుల కొమ్మాలు, స్వామి, లింగాల రంజిత్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబులకు బస్టాండ్ క్లీనింగ్ శిక్ష



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-
ఇటీవల జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణ ట్రాఫిక్ సిఐ బి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహణలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిలో నలుగురు మందుబాబులకు మంచిర్యాల పట్టణంలోని బస్టాండ్ క్లీనింగ్ చేసే శిక్షను విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చిందని మంచిర్యాల ట్రాఫిక్ సిఐ బి సత్యనారాయణ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహణలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిని శుక్రవారం కోర్టులో హాజరు పరచగా వారికి మంచిర్యాల సెకండ్ అడిషనల్ జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నలుగురు మందు బాబులకు ఐదు రోజులు మంచిర్యాల బస్టాండ్ ను క్లీనింగ్ నిర్వహించాల్సిందిగా కమ్యూనిటీ సర్వీసులో శిక్ష విధిస్తూ, తీర్పును వెల్లడించిందని తెలిపారు. గత కొద్ది రోజులుగా పట్టుబడిన 22 మందిని కోర్టులో హాజరుపరచుగా, అందులో 14 మందికి ట్రాఫిక్ అసిస్టెంట్ విధులు ఐదు రోజులు చేయాల్సిందిగా, మిగతా ఎనిమిది మందికి 17500 రూపాయలు జరిమానా విధించారన్నారు. వాహనదారులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## యువత స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-
నిరుద్యోగులు తమ కన్నవారికి భారంగా ఉండకుండా,స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ డా. రాజలింగు మోతె సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పాడ్యా వార్చా చాయ్ బెల్లం చాయ్ స్థాల్ నిర్వాహకుడు, పట్టణానికి చెందిన చదువుకున్న నిరుద్యోగ యువకుడు ఎనగందుల లోకేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా రాజలింగు మాట్లాడుతూ, యువత ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా, స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని, ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న నిరుద్యోగులు కన్న వాళ్లకు భారం కాకుండా స్వయం ఉపాధి వైపుముగ్గు చూపాలని సూచించారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉపాధి బాట పట్టి ఆర్థికంగా ఎదగాలన్నారు. యువత మద్యం, మాదకద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దన్నారు. నిరుద్యోగ యువతఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వయం ఉపాధి పొందుతున్న యువతకు ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందజేయాలని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శ

వర్ధన్నపేట,20డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:



ఇటీవల కాలంలో మృతి చెందిన మృతుడి కుటుంబాన్ని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు అరూరి రమేష్ పరామర్శించారు. వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని ఇల్లంద గ్రామానికి చెందిన జెట్ట బోయిన వెంకటయ్య ఇటీవల మరణించగా శుక్రవారం నిర్వహించిన దశ దినకర్మ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
21-12-2024
5

## చిన్నారులను చిన్నప్పటి నుంచే ప్రతిభావంతులుగా తీర్చి దిద్దాలి



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
చిన్న పిల్లలు పాఠశాలకు వెళ్లి వచ్చిన అనంతరం సెల్ ఫోన్ కు అలవాటు కాకుండా, చిన్నపిల్లలకు చిన్నప్పటినుండి పలు అంశాల పై అవగాహన కల్పించాలని జిల్లాలోని బెల్లంపల్లి శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో చిన్నారులకు రైమ్స్ కాంటాటా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులు వివిధ వేషధారణలతో, నృత్యం చేస్తూ వీక్షకులను అలరించారు. చిన్నారులకు పలు విషయాలపై అవగాహనా ఉండేందుకు రైమ్స్ కాంటాటా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. వీరిని విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్లు శ్రీవిద్య, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రైమరీ ఇంచార్జి సౌజన్య, ప్రీ ప్రైమరీ పల్లవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లల పెంపకంపై అవగాహన పెరగాలి

- ఏరియా జిఎం జి దేవేందర్
- బ్లడ్ సెల్ కౌంట్ మిషన్ ప్రారంభం
- పిల్లలకు సెల్ ఫోన్ అలవాటు చేయొద్దు
- పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ శ్యామల



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
పిల్లల తల్లిదండ్రులు పిల్లల పెంపకం, వారి మానసిక వికాసం, శారీరక ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని ఏరియా జిఎం జి దేవేందర్ సూచించారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవాలు భాగంగా శుక్రవారం ఏరియాలోని కేకే డిస్పెన్సరీలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల మెరుగైన ఆరోగ్యం కోసం సింగరేణి సిఎండి బలరాం నాయక్ నేతృత్వంలో యాజమాన్యం పలు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పిల్లల పెంపకం పోషణ పట్ల తల్లిదండ్రులు నిత్యం జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు సింగరేణి ఆవిర్భావ దినోత్సవమైన డిసెంబర్ 23న పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించు కార్యక్రమంలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. అనంతరం పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్యామల మాట్లాడుతూ, తల్లిదండ్రులు పిల్లల అల్లరిని మాన్పించేందుకు పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వొద్దని సూచించారు. పిల్లలు సెల్ ఫోన్ కు అలవాటు పడటం వలన శారీరక, మానసిక దుర్భలత్వానికి లోనవుతున్నారన్నారు. ఈసందర్భంగా డిస్పెన్సరిలో అధునాతన సాంకేతికతతో కూడిన రక్త పరీక్షలు నిర్వహించే సెల్ కౌంట్ మిషన్ ను ఏరియా జిఎం జి దేవేందర్, ఏరియా సేవా అధ్యక్షురాలు స్వరూప రాణి లు సంయుక్తంగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా నాయకురాలు సుధారాణి, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డిస్పెన్సరి డివైసిఎంఓ కే నాగేశ్వరరావు, ఏరియా డివైపిఎం ఆసిఫ్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల అక్రమ అరెస్టులు సరికావు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
ఆటో డ్రైవర్ల, యజమానుల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు జేఏసీ పిలుపుమేరకు చలో అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్లను, యాజమానులను అక్రమంగా అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్ కు తరలించడం సరికాదని ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షుడు మొయ్య రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముందుగా ఆటో డ్రైవర్ల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను నొక్కుతుందని విమర్శించారు. ఆటో డ్రైవర్లు రాజకీయ ఉచ్చులో పడద్దని సూచించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆటో సంఘాలతో చర్చించి, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో ఆటో యూనియన్ నాయకులు బత్తిని రాజేష్, బొల్లు రవి, రాజకుమార్, సారయ్య, గోవిందుల శంకర్, ఎస్కె గౌస్, బండారి మల్లేష్, బండారి శంకర్, కట్టప్ప లు కలరు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



చింతకాని మండలం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చింతకాని ఎంపీడీవో కి అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేసుకున్న పాఠశాలకు పూర్తిస్థాయి బిల్లులు చెల్లించాలని నిధులు ఎక్కువగా వినియోగించిన పాఠశాలకు రీ ఎస్టిమేషన్ చేయించాలని మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి తోటకూరి శ్రీనివాసరావు మరియు యు. నాగేశ్వరావు గారు వినతిపత్రం అందజేశారు.

## మతోన్మాదాన్ని అమలు చేయడానికే అంబేద్కర్ పై దాడి



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
దేశంలో మతోన్మాదాన్ని అమలు చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై దాడి చేస్తుందని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గజేల్లి లక్ష్మణ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెరిగింది కనకరాజు, నాయకుడు కామిళ్ల జయరాజ్ లు ఆరోపించారు. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ, అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశాన్ని మతాల పేరుతో విచ్ఛినం చేయాలనిచూస్తున్న ఆర్ఎస్ఎస్ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం మరోసారి తన నిజస్వరూపాన్ని పార్లమెంటు సాక్షిగా బయట పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. రాజ్యాంగం పైన దాడి చేస్తూ వస్తూ, నేడు అంబేద్కర్ ను అవమాన పరుస్తూ, కించపరుస్తూ, పార్లమెంటులోనే మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. అంబేద్కర్ పట్ల, భారత రాజ్యాంగం పట్ల బీజేపీ ప్రభుత్వం ఎంత మూరంగా ఉందో ఈ సంఘటనతో తేటతెల్లమవుతుందని తెలిపారు. మతోన్మాద ఎజెండా అమలు జరగడానికి రాజ్యాంగమే అడ్డుగా నిలుస్తుందని భావించిన అమిత్ షా, మోడీ లు నేడు అంబేద్కర్ పై నీచమైన వ్యాఖ్యలు చేయడం జరిగిందని ఆరోపించారు. తక్షణమే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, అదేవిధంగా ఆయనను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి పల్తేపు శంకర్, సీనియర్ నాయకులు బొజ్జ శరత్, నియోజకవర్గ ఇంచార్జ్ గరిసే రామస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి సొల్లు శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా నాయకులు గోక శ్రీనివాస్, జుంజుపల్లి నర్సింగ్, గజెల్లి రాజమల్లు, పత్తి రామస్వామి, ఐత పరమేష్, నల్లాల మురళి, జెట్టి చరణ్ దాస్, నాగమల్ల ప్రకాష్, మేడ సమ్మయ్య, ఐత రాజశేఖర్, మాసు సంతోష్, సంకె లక్ష్మణ్, బత్తుల మీనయ్య లు పాల్గొన్నారు.

## స్త్రీ టీ యూనిట్ ప్రారంభం

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో మహిళ సంఘ సభ్యుల ద్వారా స్త్రీ టీ యూనిట్ ప్రారంభించిన ఎస్సై (శిక్షణ) రమేష్ , నాగులవంచ ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్, అనిల్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణ,ఏపీఎం,సీసీ మమత, ఇతర సంఘా సభ్యులు పాల్గొనటం జరిగింది.

## రావినూతలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు..

**బోరా సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**

**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**



మండల పరిధిలోని రావినూతల గ్రామంలోని బి.సి కాలనిలో గురువారం బోరా సతీష్ ఆధ్వర్యంలో పరలోకపు గవిని మినిస్టర్ వారిచే సెమీ క్రిస్మస్ సువార్త కూడిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరై ఏసుక్రీస్తు ఆరాధిస్తూ ప్రార్థనలు భజనలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి వ్యాక్యోపదేశకులుగా వ్యవహరించిన పాస్టర్ షాలేము మాట్లాడుతూ ఏసుక్రీస్తు రాకడ వల్ల ప్రపంచానికి జరిగే గురించి మేలు గురించి వివరించారు. కార్యక్రమం ఆహ్వానితులు బోరా సతీష్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలను ఆదర్శంగా తీసుకొని మనుషులంతా కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక దైవజనులు పాస్టర్ బి అబ్రహం మణి, క్రైస్తవ సోదరులు తదితరులున్నారు.

# సొంతింటి కల, పెర్క్స్‌పై ఐటీ మాఫీకి
# కార్మికులందరినీ ఏకం చేస్తాం




**ఎస్సిఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు**

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
సింగరేణి కార్మికుల సొంతింటి కల, పెర్క్స్ పై ఐటి మాఫీ, మారుపేర్ల మార్పు తదితర సమస్యల పరిష్కారానికి కార్మికులందరిని ఏకం చేస్తామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహ రావు తెలిపారు. కార్మికుల పలు డిమాండ్ల పరిష్కారానికి యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి సంతకాల సేకరణలో భాగంగా శుక్రవారం ఏరియా వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసి, కార్మికులను కలుసుకుని, కార్యక్రమం వాల్ పోస్టర్లను కార్మికులతో కలిసి విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సొంతింటి కల, అలవెన్స్ లపై ఐటీ మాఫీ, మారుపేర్ల సవరింపుకై కార్మికులందరినీ ఏకం చేస్తామని, ఈ స్ట్రక్చరల్ సమావేశంలో ఈ సమస్యలను పరిష్కరించకపోతే, కలిసివచ్చే అన్ని కార్మిక సంఘాలతో ఐక్య కార్యాచరణ రూపొందించి, యాజమాన్యంతో పోరాడడానికి ముందు వరుసలో నిలుస్తామని తెలిపారు. ఇన్ని రోజులు సిఐటియు సొంతింటి కలపై కల్పించిన అవగాహనతో అన్ని కార్మిక సంఘాలు,చివరకు ప్రజాప్రతినిధులను సైతం కోల్బెల్టుకు వచ్చినప్పుడు సొంతింటి కల,అలవెన్సులపై ఐటి మాఫీ, మారుపేర్ల వంటి డిమాండ్లను పలికించేలా చేశామని, కానీ ఇప్పటివరకు అది ఏవిధంగా సాధ్యమో ఏ కార్మిక సంఘం చెప్పలేదన్నారు. యాజమాన్యానికి ఎలాంటి భారం పడకుండా, ఏ విధంగా సాధ్యమో తెలియజేసేలా కరపత్రం ద్వారా ప్రచారం చేస్తున్నామని, కార్మికులందరూ దీనిని పై అవగాహన పెంచుకోవాలని కోరారు. కార్మికుల్లో సైతం ఈ అంశంపై పెద్ద ఎత్తున ఆదరణ లభిస్తున్నదని, అదేవిధంగా కార్మికుల్లో చైతన్యం వచ్చి, గెలిచిన సంఘాల చేత యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి, 30 సంవత్సరాలు సంస్థకు రక్తం ధారపోసినందుకు యాజమాన్యం సొంతింటి కలను నెరవేర్చుకోవాలన్నారు. కార్మికులకు అవగాహన కల్పించడానికి ముందుకు వస్తుంటే, సమావేశాలు పెట్టకుండా, ఇబ్బంది పెట్టడం సరికాదని తెలిపారు. మారుపేర్ల బాధితులు క్రమక్రమంగా తగ్గుతున్నా, జాతీయ సంఘాలతో పాటు టీబీజీకేఎస్ తో కలిసి ఆర్ఎల్సి వద్ద మారుపేర్ల అంశంపై చేసిన ఒప్పందాన్ని పరిష్కరించడానికి యాజమాన్యానికి గెలిచిన సంఘాలకు మాత్రం చిత్తశుద్ధి లేకుండా పోయిందని ఆరోపించారు. ఓడినా, గెలిచిన కార్మికులు ఇచ్చిన 3వ స్థానంతో ప్రధాన ప్రతిపక్షంగా అటు గెలిచిన సంఘాలకు తమ బాధ్యతను గుర్తు చేస్తూ, యాజమాన్యంపై ఎప్పటికప్పుడు పోరాడడానికి సిద్ధంగా ఉన్న తమను బలపరచాలని కార్మికులను కోరారు. ఈ సమావేశంలో వర్క్ షాప్ పిట్ కార్యదర్శి భేతి భరత్, బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, కార్యదర్శి అల్లి.రాజేందర్, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, సీనియర్ నాయకులు అలవాల సంజీవ్, జోరుక వెంకటేష్, లింగాల రమేష్, వర్క్ షాప్ కార్మికులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలలో రూ.51 కోట్ల జమ

**జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి, 51 కోట్ల 73లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 317 కొనుగోలు కేంద్రాల ద్వారా 41 వేల 307 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఇందులో 9వేల 799మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 3436 మంది రైతుల ఖాతాలలో 51 కోట్ల 73 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 22 రైస్ మిల్లులకు సిఎంఆర్ అనుమతులు జారీ చేయడం జరిగిందన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
21-12-2024


# ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినందుకే కేటీఆర్ పై కేసు నమోదు

**ఫార్ములా ఈ రేసులో 55 కోట్ల అవినీతి**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



అధికారంలో ఉంటూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినందుకే కేటీఆర్ పై కేసు నమోదు చేసినట్లు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ఆరోపించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్ములా ఈ రేసు కేసులో భాగంగా గవర్నర్ ఆమోదం తెలపడంతో ఏవన్ గా ఉన్న కేటీఆర్ పై ఎఫ్ ఐ ఆర్ నమోదు కావడంతో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కేసిఆర్ కుటుంబ అనుచరులు ఆందోళన పడుతూ రేవంత్ రెడ్డిపై దుష్ప్రచారం చేసే విధంగా పాల్పడుతున్నారని, గత సంవత్సర కాలంగా కేటీఆర్, హరీష్ రావు వాస్తవాలను పక్కన పెడుతూ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. ఫార్ములా ఈ రేస్ లో భాగంగా కేటీఆర్ చేసిన అడ్డగోలు ఒప్పందాల వల్లనే ఆయనపై ఈరోజు కేసు నమోదు చేయడం జరిగిందని, ప్రభుత్వానికి జిహెచ్ఎంసికి మంత్రి వర్గానికి ఎలాంటి సంబంధం లేకుండా కేవలం కేటీఆర్ పురపాలక మంత్రిగా విచక్షణ రహితంతో అధికారాన్ని వాడుకొని రాష్ట్రంలో ఈ రేసును నిర్వహించడం జరిగిందన్నారు. ఫార్ములా ఈ రేసు ద్వారా అక్కడ ఉన్న ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో రాష్ట్రమంతా చూశారని, ఫార్ములా ఈ రేసులో భాగంగా కేటీఆర్ 55 కోట్ల అవినీతి చేశాడని ఏసీబీ కేసు నమోదు చేస్తే దీనిని శాసనసభలో చర్చించాలని పక్కదారి పట్టించే ప్రయత్నం టిఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని మానాల మోహన్ రెడ్డి దుయ్యబట్టారు. నిజానికి ఫార్ములా ఈ రేసు నిర్వాహణలో ప్రభుత్వం కేవలం మధ్యవర్తిత్వం వహిస్తూ సదుపాయాలను అందించడమే ఒప్పందం చేసుకుందని కానీ నిర్వహిస్తున్న కంపెనీల లాభనష్టాలకు ప్రభుత్వానికి సంబంధం లేదు అనే విధంగా ఒప్పందం చేసుకుంటే ఫార్ములా ఈ రేసు నిర్వహిస్తున్న క్రమంలో నిర్వహణ కంపెనీలకు 200 కోట్లు నష్టం రావడంతో కేటీఆర్ ప్రజాధనాన్ని 55 కోట్ల రూపాయలు వారికి దారాదత్తం చేశాడని, ఆ కారణంగానే కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసిందని మానాల మోహన్ రెడ్డి వివరించారు. కేసీఆర్ కుటుంబం చేసిన అవినీతి ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని, దీనిని రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ నాయకులు గమనించాలని మానాల మోహన్ రెడ్డి అన్నారు. కేసీఆర్ కుటుంబం అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజల ధనాన్ని ఇష్టం వచ్చినట్లు దుర్వినియోగం చేశారని, వారు చేసిన అవినీతి ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని మానాల మోహన్ రెడ్డి అన్నారు.

**ఫార్ములా ఈ రేసు కీలక అంశాలు:-**

పార్ములా రేస్ 10 నిర్వహణకు ప్రభుత్వం చేసుకున్న అడ్డగోలు ఒప్పందాలు.. అనుమతి లేకుండా చేసిన అడ్వాన్సు చెల్లింపులపై ఏసీబీ దర్యాప్తు జరుపుతోంది. ఈ రేసుల నిర్వహణకు రాష్ట్ర మంత్రివర్గ ఆమోదం లేదు, ముఖ్యమంత్రి ఆమోదం లేదు. సీజన్ 9 నిర్వహణకు దాదాపు రూ.200 కోట్లు ఖర్చు పెట్టింది. అప్పుడు హెచ్ఎండీఏకు ఫార్ములా రేస్ కంపెనీకి మధ్య మీడియేటర్ గా వ్యవహరించిన (గ్రీన్కో) అనే ప్రైవేటు సంస్థ రూ.150 కోట్లు ఖర్చు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం (హెచ్ఎండీఏ) కేవలం ఫెసిలిటేటర్. అంటే ఏర్పాట్లకు సహకరించటం తప్ప లాభ నష్టాలతో ప్రభుత్వానికి సంబంధం లేదు. సీజన్ 9లో పార్ములా ఈ రేసును ప్రమోట్ చేసిన గ్రీన్కో భారీగా నష్టపోయింది కానీ కేటీఆర్ తన సొంత ప్రయోజనాల కోసం రెండోసారి కూడా అదే రేసు నిర్వహణకు మొగ్గు చూపారు. డిసెంబర్లో కొత్త ప్రభుత్వం రాగానే ఆ రేసు నిర్వహణను రద్దు చేసిందని, రూ.55 కోట్ల అడ్వాన్సులు తిరిగి ఇచ్చేందుకు ఫార్ములా రేస్ కంపెనీ నిరాకరించిందని, అవి ఎలా చెల్లిందారు.. ఎవరు చెల్లించారని.. ఆరా తీయటంతో డొంకంతా కదిలిందని వివరించారు.

**అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే సమానత్వం... తాహర్బిన్ హందన్**

అదేవిధంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్ మాట్లాడుతూ పార్లమెంటులో అమిత్ షా అంబేద్కర్ పైన చేసిన వాక్యాలు చూస్తుంటే సిగ్గుచేటుగా ఉందని, దేశానికి రాజ్యాంగాన్ని అందించి దేశం ప్రజాస్వామ్య యుతంగా సమానత్వంతో ఉంది అంటే అది కేవలం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే అని, అంతటి గొప్ప రాజ్యాంగాన్ని దేశానికి అందించిన అంబేద్కర్ గురించి అనుచిత వాక్యాలు చేసిన అమిత్ షా కేంద్ర హోం మంత్రిగా ఉండడం అనేది దేశానికే సిగ్గుచేటు అని, కావున రాష్ట్రపతి వెంటనే కలగజేసుకొని అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుంచి సస్పెండ్ చేయాలని, వెంటనే అమిత్ షా దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూడా చైర్మన్ కేశవేణు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు వేణురాజ్ ,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ మహేష్, అబూద్ బిన్ హన్దాన్, చందూర్ వైస్ ఎంపీపీ దశ గౌడ్, సాయికిరణ్, మాజీ కార్పొరేటర్లు స్వామి గౌడ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని ఐఎఫ్టియు నాయకుడు ఎండి జాఫర్ డిమాండ్ చేశారు. ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం పట్టణంలోని గ్రీన్ పార్క్ లో యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ప్లకార్డులతో ప్రదర్శించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి, విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వమైన కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, లేని పక్షంలో హైపర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రాజేశ్వరి, భారతి, రాజేశం, ప్రశాంత్ లు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లా క్రీడాకారులు సిఎం కప్ -2024 పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో రాణించి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఉషోదయ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలకు జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి కీర్తి రాజ్ వీరు, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫా[illegible]న్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన సిఎం కప్ -2024 పోటీలను జిల్లాలో విజయవంతం చేసే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని డిసెంబర్ 27,2024 నుండి జనవరి 2, 2025 వరకు రాష్ట్ర స్థాయిలో జరగనున్న పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. క్రీడలతో ఆరోగ్యంగా ఉండడంతో పాటు విద్య, ఉపాధి రంగాలలో రాణించేందుకు ఏకాగ్రత పెంపొందుతుందని, జీవితంలో ఎంచుకున్న ఉన్నత స్థానానికి ఎదిగేందుకు దోహదపడుతుందన్నారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకుని, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, శిక్షకులు, క్రీడాకారులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉచిత కుట్టుమిషన్ల కొరకు ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అందిస్తున్న ఉచిత కుట్టుమిషన్ల కొరకు మైనారిటీ మహిళలు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, అర్హత గల మహిళలు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, డిసెంబర్ 21 నుండి ఆన్లైన్ దరఖాస్తు ప్రతిని కార్యాలయంలో సమర్పించవలసిన అవసరం లేదని, మైనార్టీ మహిళలు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు.

## అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

**బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో చేసిన అనుచిత వ్యాఖ్యలపై జాతికి క్షమాపణ చెప్పాలని కేంద్ర హోంమంత్రిని తన మంత్రి వర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ బహుజన కమ్యూనిస్టు బిఎల్ పి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని పులాంగ్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్ పి రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక కులానికో మతానికో ప్రాంతానికో భాషాకో ప్రతినిధికాదని ఆయన ఒక విశ్వ మానవుడని పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను వెంటనే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్ టీయూ నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, బిఎల్ పి రాష్ట్ర కమిటి సభ్యురాలు దండు జ్యోతి, పార్టీ నగర కమిటి నాయకులు పద్మిని వాగ్మారే, రాధా బాయి, జిజాబాయి, ప్రకాష్, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించాలి

**పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు పి.డి.ఎస్.యూ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజేశ్వర్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగస్తులందరి పాత్ర విద్యా శాఖలో కీలకమైనదని తెలిపారు. గత 18 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో కాంట్రాక్టు ప్రాతిపదికన ఉద్యోగాలలో కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం వీరిపై నిర్లక్ష్య ధోరణి చూపడాని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. కొత్త ప్రభుత్వాము వచ్చినా విద్యారంగాన్ని తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం కనీసం విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం రేవంత్ రెడ్డి సర్కార్ కి చెల్లిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో సమగ్ర శిక్ష ఉద్యోగస్తులందరూ సమ్మె చేస్తే రేవంత్ రెడ్డి, సీతక్క కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యోగులందర్నీ రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయిన కనీసం వారితో చర్చలు జరుపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్నాయని , విద్యాశాఖలో సమ్మె ప్రభావంతో పనులన్నీ స్తంభించిపోయిన ప్రభుత్వము స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. విద్యా వ్యవస్థ సవ్యంగా కొనసాగాలంటే సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగస్తులు అందరికీ తమ విద్యార్థి సంఘం పూర్తి మద్దతు ఉంటుందని, సమ్మె ద్వారా ఉద్యమాన్ని మరింత ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ జిల్లా నాయకులు మనోజ్, నిఖిల్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో ముఖ్య ప్రణాళిక అధికారి జి సత్యం తో కలిసి పంచాయతీరాజ్, రోడ్లు, భవనాల శాఖల అధికారులతో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మురుగు కాలువలు, అంతర్గత రహదారులు, సెప్టిక్ ట్యాంక్లు, కల్వర్టులు, ప్రహారీ గోడలు, గ్రేవల్ రోడ్లు, కమ్యూనిటీ భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా గుత్తేదారులతో సమీక్షించి, ప్రతి రోజు పనుల పురోగతిని పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి రోజు పనులను పరిశీలించి, నివేదిక అందించాలని, డిసెంబర్ 31 లోగా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పనులు త్వరగా పూర్తి చేసే విధంగా సంబంధిత గుత్తేదారులకు ఆదేశాలు ఇవ్వాలని, ప్రారంభం కాని పనులను త్వరగా ప్రారంభించాలని, టెండర్ స్థాయిలో ఉన్న పనులకు త్వరగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, పనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుత్తేదారులు, సామాగ్రి, దినసరి కూలీలు ఇతర ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని, తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ ఎం స్వామిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలను పరిష్కరిస్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటిని పరిష్కరిస్తానని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు హామీ ఇచ్చారని సంఘం బాధ్యులు తెలిపారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు ఆధ్వర్యంలో కమిటీ కలిసింది. డిసెంబర్ 17 పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు నిర్వాహకులను ఆయన అభినందించారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, సీనియర్ సిటిజన్స్ అనుభవం కుటుంబానికి, సమాజానికి ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా ప్రతినిధులు కలెక్టర్ ను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా నాయకులు రామ్మోహన్ రావు, హమీద్దీన్, ఈవీఎల్ నారాయణ, ప్రసాదు, జీవన్ రావు, లక్ష్మీనారాయణ, బాబా గౌడ్, రైసుద్దీన్, బాలస్వామి తదితరులు ఉన్నారు.



# పిసిసి లేఖను కలెక్టర్ కు అందజేసిన ఐఎన్టియుసి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దడువాయి కార్మికుల సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లేఖను ఐఎన్టీయూసీ దడువాయి కార్మికుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు అందజేశారు. ఈ సందర్భంగా పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు ఐ ఎన్ టి యు సి నాయకులు మల్యాల గోవర్ధన్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డు శ్రద్ధానంద్ గంజిలో పనిచేస్తున్న దడవై కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గతంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. పిసిసి అధ్యక్షుడి హోదాలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కార్మికులపై ఉన్న చిత్తశుద్ధితో జిల్లా కలెక్టర్ కు ప్రత్యేకంగా లేఖను రాసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరడం పట్ల ఐఎన్టియుసి నాయకులు మల్యాల గోవర్ధన్, దడువాయి యూనియన్ అధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆర్. రవీందర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ నాయకులు మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిగా వ్యవహరిస్తుంది అనడానికి అధ్యక్షుని హోదాలో జిల్లా కలెక్టర్ కు ప్రత్యేకంగా లేఖ రాయడమే నిదర్శనంగా కనబడుతుంది అన్నారు. అందుకు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. దడువై కార్మికులకు వ్యవసాయ మార్కెట్ 15 కిలోమీటర్ల పరిధిలోని ఐకెపి సెంటర్లలో కార్మికులకు అవకాశం కల్పించాలని, కార్మికులకు కనీస వేతనాలు అందించాలని, ఇందిరమ్మ ఇండ్లను కార్మికులందరికీ మంజూరు చేయాలని, కోరడం జరిగిందని అన్నారు. సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దడువాయి యూనియన్ గౌరవ అధ్యక్షుడు లవంగా అశోక్, అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రణం రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
21-12-2024


## గాయాల పాలైన మహిళ చికిత్స పొందుతూ మృతి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




కూలీ పనులు వెళ్లి ప్రమాదవశాత్తు పడిపోయి గాయాల పాలైన వివాహిత మహిళ శుక్రవారం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఎడపల్లి మండలం పోచారం గ్రామానికి చెందిన తాడేం లక్ష్మీ (36) అనే వివాహిత మహిళ నాటు వేయడానికి కూలీ పనులకు వెళ్లింది. అనంతరం కూలీలందరూ కొంత సేద తీరేందుకు వక్కనే ఉన్న దూపల్లి రైల్వేగెట్ పట్టాల వద్ద కూర్చున్నారు.రైలు వచ్చేశబ్దం రావడంతో కూలీలు పక్కకు వెళ్లగా లక్ష్మి మాత్రం వెళ్లలేకపోయింది. రాయలసీమ ఎక్స్ ప్రెస్ రైలు అతివేగంగా వెళ్లే గాలికి లక్ష్మీ పక్కకు పడిపోవడంతో ఆమెకు గాయా లయ్యాయి.స్థానికులు 108కు ఫోన్ చేయగా క్షతగాత్రురాలిని నిజామాబాద్ ఆస్పత్రికి తరలించారు. ఆమె చికిత్స పొందుతూ మృతి చెందిందని స్థానికులు తెలిపారు. మృతురాలికి భర్త, ఓ కుమార్తె ఉన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడు కటారి రాములును అరెస్టు దుర్మార్గం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అసెంబ్లీలో చర్చించాలని ఆటో జేఏసీ పిలుపు ఇస్తే ముందస్తు అరెస్టులు చేయడం దుర్మార్గం అని అన్నారు. ప్రభుత్వం ఆటో కార్మికులకు నెలకు 12000 రూపాయలు ఇస్తానన్న హామీని విస్మరించింది వెంటనే ఆటో కార్మికులకు 12000 చొప్పున పారితోషికం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని, లేకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జావేద్, పండరి, ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

## డా.బిఆర్ అంబేద్కర్ కొందరి వాడు కాదు.. అందరి వాడు..

**భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసిన వాక్యాలకు అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలి.**

**మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ డిమాండ్**


హనుమకొండ,20డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:



పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ పై రాజ్యసభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ వెంటనే కేంద్ర మంత్రివర్గం నుంచి హోంశాఖ మంత్రిని బర్త్ రఫ్ చేయాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ రాజ్యసభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమాన పరుస్తూ ఇలాంటి వ్యాఖ్యలు చేశారంటే మీ పార్టీకి మీకు మీ మంత్రి వర్గానికి దళితులు అంటే ఎంత చిన్నచూపో అర్థం అవుతుంది. కానీ ఈనాడు అంబేద్కర్ అంటే ఒక దళిత వర్గానికి చెందిన వ్యక్తి కాదు యావత్ భారత దేశ ప్రజల ఆకాంక్ష ఆరాధ్య దైవం అని మీరు గుర్తు చేసుకోవాలని అన్నారు. ఈనాడు భారతదేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని దేవుడు లాగా అందరూ ఆరాధిస్తారు. ఇది మన భారతదేశ సంస్కృతి. అది మీరు మరిచి భారత దేశంలో ఒక్కడే అధాని ఒక్కటే మతం ఒక్కటే పార్టీ బీజేపీ అనే విధంగా ఒక్కడే ప్రధాన మంత్రి మోడీ అని అయన జపం చేస్తూ, పరిపాలనను పక్కకు పెట్టి కాలయాపన చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మీరు చేసిన అనుచిత వాక్యాలను వెనక్కి తీసుకొని, ఇదే పార్లమెంట్ సాక్షిగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## బోధన్ లో ఫోర్జరీ సర్టిఫికెట్ కలకలం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




బోధన్ పట్టణంలో ఫోర్జరీ సంతకం చేసిన సర్టిఫికెట్ కలకలం సృష్టించింది. బోధన్ తాసిల్దార్ సంతకంతో జారీ అయిన ఈ సర్టిఫికెట్‌పై పలు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. మీసేవ కేంద్రాల ద్వారా జారీ అయ్యే ఈ సర్టిఫికెట్ లు రెవెన్యూ కార్యాలయంలో కొందరు వ్యక్తుల సహకారంతోనే ఫోర్జరీ సంతకాలతో కూడిన సర్టిఫికెట్లు జారీ అవు తున్నట్లు తెలుస్తోంది. బోధన్ మున్సిపాలిటీలో శానిటేషన్ విధులు నిర్వహించడానికి కొందరు దరఖాస్తు చేసుకున్నారు. గతంలో మున్సిపాలి టీలోని వివిధ విభాగాలలో విధులు నిర్వహించి మృతి చెందిన సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులు కూడా దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ క్రమంలో కొందరు ఉద్యోగ బయోడేటా లో ఫోర్జరీ సర్టిఫికెట్లు జత చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫోర్జరీ సర్టిఫికెట్ల వ్యవహారం వెలుగులోకి రాగానే మీసేవ కేంద్రాల పైన,డాక్యుమెంట్ రైటర్ల పైన పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ ను వివరణ కోరగా తమ వద్దకు వచ్చిన దరఖాస్తులను పరిశీలన నిమిత్తం తహశీల్దార్ కార్యాలయం కు పంపించడం జరిగిందన్నారు. తహసీల్దార్ ను వివరణ కోరగా మున్సిపల్ కార్యాలయం నుండి ఫోర్జరీ సర్టిఫికెట్లు ఇంకా తన వద్దకు రాలేదని రాగానే తగిన విచారణ జరుపుతామని తెలిపారు.

# యాసంగికి విరివిగా పంట రుణాలు పంపిణీ చేయాలి

**జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ఆయా రంగాలకు రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. ప్రత్యేకించి ప్రస్తుత యాసంగి సీజన్లో పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం జరిగింది. 2024-25 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి, ప్రస్తుత యాసంగిలో రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ ఏడాది ఖరీఫ్ లో రూ.2640 కోట్లు పంట రుణాలుగా అందించాలని లక్ష్యం కాగా, రూ.2285.25 కోట్లు పంపిణీ చేసి 86.56 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు అందరూ చొరవ చూపాలన్నారు. యాసంగిలో రూ.1762.74 కోట్ల రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు. గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఖరీఫ్ సీజన్ లో రూ. 2437 కోట్ల రుణాలకు గాను రూ. 1801.72 కోట్లు పంపిణీ చేసి 73.94 లక్ష్యాన్ని సాధించారని, రబీ సీజన్లో రూ.1625.20 కోట్లకు గాను రూ.1545.65 కోట్లు పంపిణీ చేసి 95.11 శాతం లక్ష్య సాధన జరిగిందని తెలిపారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, వంద శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా బ్యాంకులు లేని చోట కొత్త బ్రాంచులను ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని బ్యాంకర్లకు హితవు పలికారు. నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ భూపతి రెడ్డి లేఖ ద్వారా ప్రతిపాదించిన మేరకు సిరికొండ మండలం చిమన్ పల్లి, ఇందల్వాయి మండలం నల్లవెల్లి గ్రామాలలో బ్యాంకు శాఖలను ఏర్పాటు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు గాను రైస్ మిల్లర్లకు పెండింగ్ లో ఉన్న బ్యాంకు గ్యారంటీలను వెంటనే మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని హితవు పలికారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. తదుపరి సమావేశం నాటికి పరిస్థితిలో స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు. వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి కోర్సుల్లో అందిస్తున్న శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు యూనిట్ల స్థాపన కోసం రుణాలు అందించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో నూతనంగా నెలకొల్పుతున్న మోడల్ సీ.ఎస్.సీ - ఐ.సీ.టీ లకు సంబంధించి రూపొందించిన గోడప్రతులను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లాలో మారుమూల గ్రామాల్లో డిజిటల్ సేవలతో పాటు బ్యాంకింగ్ ఆధార్ సేవలను అనుసంధానిస్తూ, 100 మంది నిరుద్యోగులకు ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం కింద ఉపాధి అవకాశం కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు డిజిటల్ సేవలను అందుబాటులోకి తేవడానికి ఇవి ఉపయోగపడతాయని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కింద మహిళా పొదుపు సంఘాల సభ్యులకు ఈ ప్రాజెక్ట్ ద్వారా ఉపాధి కల్పించనున్నట్లు అదనపు కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్బీఐ ఎల్.డీ.ఓ పృథ్వీ, డీఆర్డీఓ సాయాగౌడ్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ అశోక్ చవాన్, నాబార్డు ఏజీఎం ప్రవీణ్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి

- ప్రజల సమస్యలను పట్టించుకోకుండా అంబేద్కర్ జపం చేయడం ఫ్యాషన్ గా మారింది
- అంబేద్కర్ పెట్టిన బిక్షతోనే దేశాన్ని ఏలుతున్నారు అని మర్చిపోవద్దు
- మత గ్రంథాలతో కాదు.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం తోనే దేశం నడుస్తోంది
- అంబేద్కర్ ను అవమానించిన చోటే క్షమాపణ చెప్పాలి
- లేదంటే దేశవ్యాప్తంగా ఆందోళన చేపడతాం
- ఐద్వా జిల్లా కార్యదర్శి బెజగం సుజాత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




బాబాసాహెబ్ అంబేద్కర్ ను పార్లమెంటులో అవమానించినందుకు అమిత్ షా ను భర్తరఫ్ చేయాలని ఐద్వా డిమాండ్ చేసింది. అమిత్ షా వాక్యాలపై నాగారం ఐదవ టౌన్ పరిధిలో ఐద్వా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున క్యాండిల్ ర్యాలీ నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి బెజ్గం సుజాత మాట్లాడుతూ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా భారత దేశ ప్రజల ఏ రకమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు, వారు ఏమి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, విద్యా, వైద్యం, ఉద్యోగం, మహిళలపై హింస వీటి గురించి మాట్లాడకుండా అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అని జపం చేయడం ఈమధ్య ఫ్యాషన్ అయిపోయిందన్నారు. ఆయన ఏమన్నా దేవుడా.. ఆయన కూడా మనిషే కదా.. అన్నిసార్లు ఆయనను తలిచే బదులు దేవున్ని గుర్తు చేసుకుంటే పది జన్మల పుణ్యమైన వస్తుందని పార్లమెంటులో అవమానించడం సరికాదన్నారు. ఈ సందర్భంగా బిజెపి ప్రభుత్వానికి మేము చెప్పదలుచుకున్నది ఏమిటంటే మీరు కుర్చీలలో కూర్చొని దేశాన్ని ఏలుతున్నారంటే అది బాబా సాహెబ్ అంబేద్కర్ పెట్టిన బిక్షం అని మేము గుర్తు చేస్తున్నాం అన్నారు. భారతదేశం భగవద్గీత, ఖురాను, బైబిల్లో పైన ఆధారపడి నడవట్లేదు, బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పై భారతదేశం నడుస్తున్నదని, కాబట్టి బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఏ పార్లమెంట్ లో అయితే అవమానించావో అదే పార్లమెంట్లో క్షమాపణ చెప్పి నీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేసి నిన్ను ఇంటికి పంపించే అంతవరకు వెంబడిపడతామన్నారు. నోరు జాగ్రత్త అమిత్ షా జి అని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు రజియా, నగర నాయకులు రేఖ, శ్రీదేవి, పద్మ, యశోద, శిరీష, నాగారం ప్రాంతవాసులు, 80 క్వార్టర్స్ వాసులు, ఆర్ జి కే వాసులు, దొడ్డి కొమురయ్య నగర్ వాసులు, బహుజన కాలనీ వాసులు పాల్గొన్నారు.

# విపరీతంగా పెరిగిన చలి..

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యుల సూచన..
- చలిమంటలను ఆశ్రయిస్తున్న జనాలు..
- చలితో గుండెపోటు ప్రమాదం..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తెలంగాణలో చలి విపరీతంగా పెరిగింది.ఈశాన్య గాలుల ప్రభావం వల్ల చలి తీవ్రస్థాయిలో పెరిగిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు కోరుతున్నారు. ఉత్తరాది నుంచి బలమైన చలిగాలులు వీయనున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో ఉష్ణో గ్రతలు పడిపోయి చలి మరింత పెరిగే అవకాశముందని హెచ్చరించారు. మరో మూడు రోజుల వరకు రాత్రి ఉష్ణోగ్రతలు 2నుంచి 8డిగ్రీల వరకు నమోదు కావచ్చని సూచించారు. చలి రోజురోజుకు పెరగడంతో జనాలు చలిమంటలు కాస్తున్నారు.

### అప్రమత్తత అవసరం..

వాతావరణంలో వేగంగా వస్తున్న మార్పులతో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నట్లు వైద్యులు హెచ్చరిస్తున్నారు. సరైన జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.ఈ చలి సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. ప్రధానంగా..ఈ చలి కారణంగా శరీర ఉష్ణోగ్రతలు వేగంగా తగ్గిపోతాయి. ఆ సమయంలో శరీరంలో ఎక్కు వ భాగం కవర్ అయ్యే విధంగా దుస్తులు ధరించాల్సినఅవసరముందని, చలి సమయంలో వీలైనంత వరకు బయట తిరగకుండా పనులు త్వరగా ముగించుకుని ఇంటికి చేరుకోవాలని చలికాలంలో రాత్రి వేళ గుండెపోటులు ఎక్కువగా నమోదవుతుంటాయని వైద్యులు చెబుతు న్నారు. మధ్యరాత్రి.. తెల్లవారు జాముల్లో హార్ట్ ఎటాక్కు ఆస్కారం ఉంటుందని విశ్లేషిస్తున్నారు. చలికి రక్తనాళాల్లో ప్రసరణ తగ్గిపోవడంతో పాటుగా రక్తం గడ్డకట్టడంతో ఈపరిస్థితి తలెత్తుతుందని వివరిస్తున్నారు.హృద్రోగులు,ఇతర దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలున్నవాళ్లు తప్పకుండా స్వెట్టర్స్ వేసుకుని ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఆస్తమా, ఊపిరితిత్తుల సమస్యలు న్నవాళ్లు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని, చలిగాలుల ప్రభావంతో ఇలాంటి వాళ్లు త్వరగా అనారోగ్య సమస్యలకు గురి కావొచ్చని చెబుతు న్నారు.అలాంటివాళ్లు ఇబ్బందులు తలెత్తితే వీలైనంత త్వరితంగా వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచిస్తున్నారు. చలికాలంలో కాలుష్య ప్రభావంతో పొగమంచుకు ఎక్కువ ఆస్కారం ఉంటుంది. మధ్యరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయని, వాతావరణ పరిస్థితులను గమనించి ప్రయాణాలు సాగించడం మంచిదని..చలికాలంలో మితిమీరిన ఎక్సర్సైజులు చేయడం కూడా మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు.

### ఒక్కసారిగా పెరిగిన చలి తీవ్రత :

జిల్లాలో ఒక్కసారిగా వాతావరణంలో మార్పు కనిపిస్తోంది. ప్రధానంగా తెలంగాణలో చలి తీవ్రత బాగా పెరిగింది. ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి.తేమతో కూడిన గాలులు వీస్తుండడంతో పాటు,వాతా వరణంలో తేమ శాతం ఎక్కువగా ఉండడంతో కొన్నిచోట్ల గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతల్లో వ్యత్యాసం ఎక్కువగా కనిపిస్తోంది.రాష్ట్రంలో ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి కరీంనగర్, కామారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, సిద్దిపేట, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో 10డిగ్రీలకంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని,అలాగే చాలాచోట్ల సాధారణం కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. వాతావరణంలో వేగంగా వస్తున్న మార్పులతో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నట్లు వైద్యులు హెచ్చరిస్తున్నారు.సరైన జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
21-12-2024


# సాగునీటి కాలువల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయటం హర్షనీయం

**భువనగిరి ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



మూసి పరీవాహక ప్రాంతాల్లో కలిగి ఉన్న రైతుల కళ సహాకారం చేసేందుకు బునాదిగాని కాల్వ, పిల్లాయి పల్లి కాలువల అభివృద్ధి కోసం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి 475 కోట్ల ప్రభుత్వ నిధులను మంజూరు చేయించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే భూగర్భ జలాలు అభివృద్ధి పరిచేందుకు చర్యలు చేపట్టడమే గాక మూసి పరివాక ప్రాంతాలలో కలిగి ఉన్న కాల్వల మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హెల్మెట్ కృష్ణారెడ్డి అన్నారు. అంతేగాక ఎన్నికల సందర్భంగా ఈ కాలువల నిర్మాణం కోసం నిధులను తెస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ మేరకు నిధులు తీసుకురావటంతో అన్నదాతలు హర్ష వ్యక్తపరుస్తున్నారని కృష్ణ రెడ్డి వివరించారు. అన్నదాతల కల సహకారమైనందుకు మండల వ్యాప్తంగా ఎమ్మెల్యే గారి చిత్రపటానికి పాలాభిషేకాలు చేస్తూ సంబరాలు నిర్వహించారు. భువనగిరి మండలం అనాజీ పురం గ్రామం చెరువు అలుగు వద్ద భూనాధిగాని చెరువుకు వెళ్లే కాలువ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ ఉత్తం కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు నిధులు మంజూరు చేయించడంలో కృషి చేసినందుకు హర్షం వ్యక్తపరిచారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేష్, కనుకుంట్ల బాబురావు, భువనగిరి మాజీ ఎంపీపీ నరాల నిర్మల, తోటకూరి వెంకటేష్, చుక్క స్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ కొండల్ రెడ్డి, బొల్లేపల్లి అశోక్, మాజీ ఉప సర్పంచి మైలారం వెంకటేష్ మండల నాయకులు పాల్గొన్నారు.

# గ్యార్వీ షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర గౌడ్..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రతి సంవత్సరం ముస్లిం మాసాల ప్రకారం రబ్బీసాని మాసంలో దర్గా వద్ద గ్యార్మీ పండుగను, హిందువులు, ముస్లింలు మమేకంగా ఘనంగా జరుపుకుంటారని అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, గ్యార్మి పండుగ పురస్కరించుకుని అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఈద్గా నందు నిర్వహించిన ఉత్సవాల్లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొన్ని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఒకరి ఇంటి వద్ద నుండి సందల్ ఊరేగింపుతో దర్గా వద్దకు చేరుకుని ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుండి జెండా దర్గా వద్దకు తీసుకువచ్చి దర్గా వద్ద నిలుపుతారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో నాయకులు కూన సత్యం గౌడ్, కావూరి ప్రసాద్,వాసు, నవీన్ రెడ్డి,లక్ష్మీనారాయణ, నవాజ్, కైజర్, సయ్యద్, రెహ్మాన్, సుల్తాన్, అబ్దుల్, కలీల్,అలహాబాక్ష,ముస్తఫా,షఫీ,సోయల్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ మీద ప్రభుత్వం అక్రమ కేసులు పెడితే సహించేదిలేదు..

**మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు**




బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ కేసులు పెట్టినందుకు, ఖండించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, రంగారావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తన స్వార్థం కోసం తన కుటుంబ స్వార్థం కోసం చేస్తున్న అరాచకాలను ప్రతి ఒక్కదాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి అడ్డు తలుగుతున్నందుకు కేటీఆర్ ని ఏదో ఒక విధంగా కేసులు పెట్టి జైల్లో వేయాలని చూస్తున్నాడు తప్ప రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీల మీద ఎప్పుడైనా రివ్యూ మీటింగ్ పెట్టిన దాఖలాలు లేవు కానీ కేటీఆర్ ని ఏ విధంగానైనా జైల్లో వేయాలని గంటలు గంటలుగా పోలీస్ డిపార్ట్మెంట్ , తోటి మంత్రులను కూర్చోబెట్టుకొని ప్లాన్ చేయడం తన కక్షపూరిత వ్యక్తిత్వానికి నిదర్శనమని అన్నారు డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా నిన్నటి వరకి మీ మీద పోటీ చేసిన పట్నం నరేందర్ రెడ్డిని అక్రమ కేసు బనాయించి జైల్లో ఉంచారు ఇప్పుడు కేటీఆర్ పై అక్రమ కేసులు బానాయించి జైల్లో వేయాలని చూస్తున్నారు మీరు ఎంత చేసినా భయపడే వాళ్ళు ఎవరూ లేరని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో కచ్చితంగా మీకు బుద్ధి చెప్తారని అన్నారు..

# కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కలిసిన చౌటుప్పల ఆర్ఆర్ఆర్ బాధితులు

- నార్త్ సైడ్ ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్‌ను 28 కిలోమీటర్ల నుండి 40 కిలోమీటర్లకు మార్చండి
- సాధ్యమైనంత మేర పునరాలోచించి ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్ ను మారుస్తాం
- ఆర్ ఆర్ ఆర్ భూ నిర్వాసితుల సంఘం కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



నార్త్ సైడ్ ఆర్ఆర్ఆర్ ను 28 కిలోమీటర్ల నుండి 40 కిలోమీటర్ల మేర మార్చి తమ ప్రాంతవాసులకు న్యాయం చేయాలంటూ చౌటుప్పల భువనగిరి, వలిగొండ, గజ్వేల్ భూ నిర్వాసితుల సంఘం కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి శుక్రవారం దేశ రాజధాని లోని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి గారితో కలిసి కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ జయరాం గౌడ్ గారి గారికి కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అంతేగాక తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఆర్ ఆర్ ఆర్ అలైన్మెంటును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దక్షిణ భాగాన 40 కిలోమీటర్ల మేర మార్చాలని, అదేవిధంగా నార్త్ సైడ్ అలైన్మెంటు ను 40 కిలోమీటర్ల మేర పెంచుతూ మార్చాలని వారు మంత్రి కేంద్ర మంత్రులతో కోరారు. నార్త్ సైడ్ 28 కిలోమీటర్లకు నిర్ణయించడంతో ముఖ్యంగా చౌటుప్పల, భువనగిరి, గజ్వేల్ మున్సిపాలిటీల ప్రాంతాలు రెండు మూడు భాగాలుగా విడిపోవాల్సిన పరిస్థితులు ఉత్పన్న మయ్యే ప్రమాదం పొంచి ఉందని వారు వాపోయారు. ఈ కారణంగా ముఖ్యమైన ఈ మున్సిపాలిటీలలో హెచ్ఎండిఏ పరిధిలో కలిగి ఉన్న భూములు, గృహ ఆవాసాలకు భారీగా నష్టం వాటిల్ల నున్నదని వారు కేంద్ర మంత్రులతో విన్నవించారు. ఆర్,ఆర్,ఆర్ అలైన్మెంటును సౌత్ సైడ్ లాగా 40 కిలోమీటర్లకు మార్చి ఈ ప్రాంత వాసులకు న్యాయం చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు స్పందిస్తూ, హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిలో కలిగి ఉన్న ఈ ప్రాంత వాసుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడు రజల విన్నపాలను స్పందిస్తుందని వివరించారు. ఈ మేరకు ఆర్ ఆర్ ఆర్ అలైన్మెంటు మరో మారు తాము పునరాలోచించి సాధ్యమైనంత వేర మార్చేందుకు కృషి చేస్తామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. అంతేగాక పూర్తిస్థాయిలో మీ ప్రాంతాల ప్రజలకు న్యాయం కలిగే విధంగా ఆర్ ఆర్ ఆర్ బాధితుల విన్నపాల మేరకు తాను సంబంధిత అధికారులతో సమగ్రంగా ఆలోచించి సాధ్యమైనంత మేర పూర్వం సిద్ధం చేసిన అలైన్మెంటును మార్చి న్యాయం చేస్తామని కేంద్ర మంత్రులు హామీ ఇచ్చినట్లు వారు వివరించారు. శుక్రవారం కేంద్ర మంత్రులకు వినతి పత్రాన్ని అందజేసిన వారిలో భూ నిర్వాసితుల సంఘం నాయకులు త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు గుజ్జుల సురేందర్ రెడ్డి, మరుపాక లింగం గౌడ్, దబ్బేటి రాములు గౌడ్, జాల వెంకటేష్ యాదవ్, బోరం ప్రకాష్ రెడ్డి, కొడారి నర్సింగరావు, మోదుగు అనిల్ రెడ్డి లు పాల్గొన్నారు.



# అన్యాయం జరిగిన కార్మికులకు అండ

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..**

**ఆరు నెలల వేతనం 60,000/- వేలు ఇప్పించిన, రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన కార్మికుడు నరేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్ నగర్ ఇండస్ట్రియల్ ఏరియా లో "ఉట్ర ఫ్యాన్ కంపెనీ" సుభాష్ నగర్ లో నరేష్ హెల్పర్ గ గత కొన్ని సంవత్సరల నుంచి కంపెనీలో పని చేసేవాడు, కంపెనీ యజమాన్యం నరేష్ అనే హెల్పర్ కు ఆరు నెలల వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో డ్యూటీ మానేయడం జరిగింది... మొత్తం ఆరు నెలల వేతనం రూ.60 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగిన యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవ డంతో విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు...వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యొక్క యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడు నరేష్ కు రావాల్సిన ఆరు నెలల వేతనం మొత్తం 60,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు నరేష్ మాట్లాడుతూ ఈ రోజుల్లో కూడా కార్మికులకు న్యాయం చేయడంలో ముందుండి ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రతి కార్మికునికి న్యాయం చేస్తున్న రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

# రహస్యంగా రూ.55 కోట్లను ఈ రేస్ వాళ్లకు చెల్లింపులు చేయడం తప్పు చేయడం కాదా?

**కెటిఆర్ వ్యాఖ్యలను ఖండించిన గాలి బాలాజీ టీపీసిసి కార్యదర్శి, పీసీసీ కో ఆప్షన్ సభ్యులు.**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఫార్ములా ఈ కార్ రెసింగ్ వ్యవహారంలో కెటిఅర్ వివరణలను ఖండించిన గాలి బాలాజీ టీపీసిసి కార్యదర్శి, పీసీసీ కో ఆప్షన్ సభ్యులు. ఆర్ బిఐ మీ ప్రభుత్వానికి 8 కోట్ల రూపాయలు జరిమానా విధించింది వాస్తవమా కదా? ఆ జరిమానాని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించిది నిజమా, కాదా? మీరు ఏ తప్పు చేయకపోతే ఆర్‌బిఐ ఎందుకు జరిమానా విధించింది, అనుమతి లేకుండా విదేశీమారకం చెయ్యటం నేరం కాదా? ప్రభుత్వ అనుమతి లేకుండా రహస్యంగా 55కోట్లను ఈ రేస్ వాళ్లకు చెల్లింపులు చేయడం తప్పు చేయడం కాదా? ప్రజల సొమ్మును మీరు రహస్యంగా ఎలా చెల్లింపులు చేస్తారు. ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగం పెంచటానికి ఈ రేస్ కి ఏమి సంబంధం. అమెరికా లో చదివిన మీరు మాట్లాడవలసిన మాటలేనా. రేవంతరెడ్డి కి భూమి వుంది అది టీడీపీ హయాంలో ప్రభుత్వం ఈ ఫార్ములా కోసం తీసుకుంది అందుకే ఆయనకు ఫార్ములా రేస్ అంటే పడదు అంటే ఇ మాటలు మీకు సరిపోతాయా, చాలా మంది దిగ్గజాలు వచ్చారు అంటే దానివలన రాష్ట్రానికి గానీ, ప్రజలకు గానీ, జరిగిన మేలు ఏమిటి, మీ ఉద్దేశం వాళ్లపైన కేసులు పెట్టమని కోరుతున్నారా మీరు తప్పు చేయనప్పుడు విచారణ ఎదుర్కోవాలి గానీ హైకోర్టు లో స్క్వాష్ కి వెళ్లడం ఎందుకు. మేకపోతు గాంబీర్యం చూపించి మేము పోరాటాయోధులం మా రక్తం లోనే పోరాటం వుంది అని ప్రగాల్భాలు పలికి మళ్ళీ కోర్ట్ తలుపులు తడితే ప్రజలు నవ్వుకుంటున్నారని గమనించండి. నడుస్తున్న ప్రజాప్రభుత్వం లో వ్యక్తిగత ద్వేషం గానీ కక్ష సాధింపులు గానీ ఉండవని, తప్పుచేసిన వారు శిక్షను అనుభవించాలి అనేది ప్రభుత్వ ఉద్దేశం.

# భాధితులకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**చెక్కులు అందజేసిన ఇంచార్జి బండి రమేష్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గం లోని ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కు చెందిన పెద్దింటి లక్ష్మి కి 60,000/- రూపాయల చెక్ మరియు అల్లాపూర్ కి చెందిన నూలు జాన్వి 60000/- రూపాయల చెక్కులు మంజూరైనవి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 1,20,000/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య ,బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, పుష్ప రెడ్డి, కుక్కల రమేష్, కృష్ణ రాజ్పుత్, మొయిజుద్దీన్, రేష్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.



# కెపిహెచ్ బి కాలనీలో ఘనంగా రామకృష్ణ చౌదరి (ఆర్కె) పుట్టినరోజు వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెదాపా స్టేట్ యువజన నాయకుడు మొరంపూడి రామకృష్ణ జన్మదిన సందర్భంగా కేపీహెచ్బీ కాలనీ వివిధ సెంటర్లలో సంబరాలు జరిగినది , ధర్మారెడ్డి కాలనీలో రామాలయం దగ్గర భారీగా తరలివచ్చిన ఆర్కే యువసేన యువత , మిత్రులు విచ్చేసి భారీ కేకు కట్ చేయించి శాలువాలతో సన్మానం చేసి ప్రతి ఒక్కరు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్కే మాట్లాడుతూ ఇక్కడికి వచ్చిన పెద్దలకు అలాగే మిత్రులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అట్లూరు దీపక్, చెరుకూరి రవి, సురేంద్ర ,సాయి, అనిల్, తేజ, స్వరూప్ ,నవీన్, సుబ్బు, హేమంత్, వినయ్, గోపి, ఆర్కే యువసేన యువత పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాజేష్ గౌడ్, లడ్డు, గిరి, తదితరులు పాల్గొన్నారు. తదుపరి టిడిపి భవన్ లో పొగాకు జయరాం, నరేష్ ముదిరాజ్ వారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేసినారు. కె పి హెచ్ బి రోడ్ నెంబర్ 2 లో పివి శ్రీ రమణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు రమణ మాట్లాడుతూ ఇలాగే నువ్వు ఎన్నో సేవలు చేస్తూ అంచలు అంచలుగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని మరొకసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కెపిహెచ్ బి రమ్య గ్రౌండ్ వద్ద ప్రెస్ కార్యాలయం లో రామకృష్ణ ( ఆర్కె) జన్మదిన వేడుకలు జరిగినవి. ఈ కార్యక్రమంలో సూర్య ఉదయం తెలుగు దినపత్రిక తెలంగాణ ఎడిటర్ బాషా, సునీల్ కుమార్, సద్దాం, నాగేంద్ర (బుజ్జి), బాలకృష్ణ, పాల్గొన్నారు.

# ఘనంగా కూకట్ పల్లి యువజన కాంగ్రెస్ నాయకులు కలికోట శంకర్ జన్మదిన వేడుకలు

**బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వద్ద, భోజనం పంపిణి చేసిన శంకర్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి యువజన కాంగ్రెస్ నాయకులు కలికోట శంకర్ జన్మదిన వేడుకలు, కలికోట శంకర్ పుట్టిన రోజు సందర్భంగా పేద ప్రజల కడుపు నింపాలని ఒక భావనతో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వద్ద, భోజనం పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ యూత్ ప్రెసిడెంట్ సుల్తాన్, కలికోట మహేష్, బాలరాజు, జిబెన్, నవాజ్, తదితరులు పాల్గొన్నారు..




**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
16-12-2024


# సిఎంఆర్ వడ్లు అమ్ముకొని కుబేరులైన మిల్లర్లు?

(మొదటి పేజీ తరువాయి)..

కంపెనీ యజమానులు బ్రౌన్ ఈడబుల్ ఆయిల్ ను మార్కెట్లో విక్రయిస్తుంటుంది. వడ్లపొట్టును కూడా మిల్లర్లు ఇటుక బట్టీలకు వివిధ కంపెనీలకు ఎగుమతి చేస్తుంటారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైస్ మిల్లర్లు మళ్లీ వారే అధికారంలోకి వస్తారన్న ధీమాతో, ప్రభుత్వ అధికారుల అడ్డదండలతో,మిల్లులలో పౌరసరఫరాల శాఖ అధికారులు నిల్వ ఉంచిన వేలాది మెట్రిక్ టన్నుల వడ్లను మిర్లలో అధికారులతో మీలాఖత్తై గుట్టు చప్పుడు కాకుండా వేరే రాష్ట్రాల వ్యాపారస్తులకు, సీఎంఆర్ బియ్యాన్ని ఎక్స్ పోర్ట్ వ్యాపారస్తులకు, ఎక్స్పోర్టర్లకు గత నాలుగు సంవత్సరాలుగా అమ్ముకొని కుబేరులు అయ్యారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో రైస్ మిల్లులను తనిఖీ చేసే విజిలెన్స్, పౌరసరఫరాల అధికారులు తుతు మంత్రంగా తనిఖీలు నిర్వహించి వారిచ్చే మామూళ్ళను తీసుకొని వెళ్ళిపోయే సందర్భాలలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పౌర సరఫరాల విజిలెన్స్ అధికారులతో మిల్లులలో సిఎంఆర్ ఎన్ని కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం నిలువలపై సమాచారం సేకరించింది. ఈ మేరకు ప్రభుత్వం నిజాయితీగల అధికారులతో కొన్ని నెలల క్రితం ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రైస్ మిల్లులపై ఏకకాలంలో దాడులు నిర్వహించింది. మిల్లర్లు ప్రభుత్వం కళ్లుగప్పి అమ్ముకున్న సీఎంఆర్ ధాన్యం నిలువల పై విస్తూపోయే నిజాలు వెలుగు చూడటంతో ప్రభుత్వ యంత్రాంగం అవక్కింది. తెలంగాణ చరిత్రలో మిల్లర్ల మాయాజాలం అతిపెద్ద పెద్ద కుంభకోణం వెలుగుచూడటం ఇదే మొదటిసారని నిఘా అధికారులు వ్యాఖ్యానించిన విషయం విధితమే. తదనంతరం ప్రభుత్వం జారీ చేసిన కఠిన హెచ్చరికలతో ప్రభుత్వ ఖజానాకు ప్రతి రైస్ మిల్లర్లు లైన్ కట్టి కోట్లాది రూపాయలు జమ చేయడం విస్తు కలిగిస్తుంది. అంతేగాక విజిలెన్స్ నిఘా వర్గాలతో పాటు ఆయా జిల్లాల జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులు మిల్లర్లతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదేశాలను వివరించారు. మిల్లర్లు అమ్ముకున్న ప్రభుత్వ సీఎంఆర్ వడ్ల నిల్వల లెక్కగట్టి డబ్బులు కట్టించుకోవడం కొనసాగుతున్న తంతును చూస్తుంటే క్షేత్రస్థాయిలో ఆరు కాలం కష్టపడి పండించిన అన్నదాతలు తాము విక్రయించిన వరి ధాన్యాల నిలువల పేరిట మిల్లర్లు తమను నట్టేట ముంచి ప్రభుత్వాన్ని మోసం చేసి వారు కోట్లు సంపాదించడం ఏంటని ఆశ్చర్య చకితులౌతున్నారు. అంతేగాక రాష్ట్రంలోని మిల్లర్లలకు ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు గత 8మిది సీజన్లలో ప్రభుత్వ సిఎంఆర్ వడ్లను అమ్ముకున్న మిల్లర్ల అసలు రూపాలను అధికారులు తేల్చిన లెక్కల ప్రకారం ప్రభుత్వానికి వారు చెల్లించకపోతే మిల్లులు సీజ్ చేయడమే కాక వారిపై ఈ సి చట్టం ప్రకారం చర్యలు చేపట్టడమేగాక, వారి ఈఎండి లను జప్తు చేయడం జరుగుతుందని హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇంతకాలం తాము ఇబ్బందుల్లో ఉన్నామని భుకాయిస్తున్న మిల్లర్లు, క్షణిక కాలంలో కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి చెల్లించేందుకు ఎలా ముందుకు వస్తున్నారని అన్నదాతలు ప్రశ్నిస్తున్నారు.



### యాదాద్రి భువనగిరి జిల్లాలో టెండర్ పాడిన కేంద్రీయ బండార్, మిల్లర్లు కలిసి ప్రభుత్వ సిఎంఆర్ ధాన్యాలను అమ్ముకుల తీరు

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పౌరసరఫరాల అధికారులు తెలిపిన గణాంకాల ప్రకారం 51 రైస్ మిల్లులలో 40 రైస్ మిల్లుల్లో ప్రభుత్వం నిల్వ ఉంచిన లక్షలాది మెట్రిక్ టన్నుల సీఎంఆర్ ధాన్యాలను గుట్టు చప్పుడు కాకుండా అమ్ముకున్నట్లు స్పష్టం చేస్తున్నారు.మరి గత 8 సీజన్లుగా వారి దగ్గర ఉన్న సీఎంఆర్ వడ్ల నిలువలు వివరాలు వివరించి చెప్పకపోవడం గమనార్హం. ప్రభుత్వ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లాలోని 40 రైస్ మిల్లర్లకు పౌర సరఫరాల శాఖ మెస్సర్స్ కాదాంబరి పవర్ బాయిల్డ్ రైస్ మిల్ బట్టుగుడానికి 18395.242 మెట్రిక్ టన్నులు, అదేవిధంగా విద్య ఆగ్రో ఫుడ్ ప్రొడక్ట్స్ తుమ్మలగూడం రైస్ మిల్లుకు 13006.295 మెట్రిక్ టన్నులు, లక్ష్మీ నరసింహ ఆగ్రో ఇండస్ట్రీస్ కు 10,192.712 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం, ఇంద్రకీలాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ కు 9287.899 మెట్రిక్ టన్నుల ధాన్యం, మెస్సర్స్ మల్లికార్జున ఆగ్రో ఇండస్ట్రీస్ ఆలేరుకు 11,173.482, మెట్రిక్ టన్నుల పరిధాన్యం శ్రీ లక్ష్మీ పార్ బయల్ ఇండస్ట్రీస్ కు 9045.347 మెట్రిక్ టన్నుల ధాన్యం, వినోద్ ట్రేడర్స్ భువనగిరి రైస్ మిల్ కు 7227.257 మెట్రిక్ టన్నులు లతోపాటు మిగతా రైస్ మిల్లులకు 6000 వేల మెట్రిక్ టన్నుల నుండి 877 మెట్రిక్ టన్నుల సి.ఎం.ఆర్ వడ్లను నిల్వ ఉంచింది. రాష్ట్ర ప్రభుత్వ సిఎంఆర్ ధాన్యాలను ఆయా మిల్లులలో ఉంచింది. అయితే జిల్లా పౌర సరఫరాల శాఖ ప్రకటించిన ఈ లెక్కలు గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లాలోని రైస్ మిల్లర్లకు ఎన్ని మెట్రిక్ టన్నుల సిఎంఆర్ ధాన్యాలను కేటాయించింది, ప్రతి మిల్లుల యజమానులు క్లస్టర్ మిల్లింగ్ రైస్ ప్రభుత్వానికి చెల్లించినది ఎంత మిగులు సిఎంఆర్ వడ్లు ఎన్ని మెట్రిక్ టన్నులలో బ్యాలెన్స్ నిల్వలు ఉన్నాయన్న విషయాలను స్పష్టం చేయకపోవడంతో అధికారులు రైస్ మిల్లలతో లోపాయి కారి ఒప్పందాలు ఏమైనా ఉన్నాయా అన్న అనుమానాలు పరిశీలకులకు కలుగుతున్నాయి. గతంలో యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అధికారుల బృందం మిల్లుల వారిగా ప్రభుత్వ వరి ధాన్యాల స్టాక్ ను పరిశీలించి సమగ్ర నివేదికలను ప్రభుత్వానికి సమర్పించే విషయం తెలిసింది. అంతేగాక శ్రీవిద్య ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని రామ్మోహన్ రావు అనే వ్యక్తి బినామీగా ఈ సంస్థలో ఉంటూ యాదాద్రి రైస్ మిల్ కాంట్రాక్టగా మీరు నడుపుతూ మల్లికార్జున పార్ బాయిల్డ్ రైస్ మిల్ తోబాటు విందు భవాని రైస్ మిల్లు తోపాటు కోదాడ వెంకటేశ్వర్ పార్ బాయిల్ రైస్ మిల్లులను నిర్వహించేవాడు అంతేగాక రాఘవ రత్న రైస్ మిల్లులను లీజుకు తీసుకొని యాదాద్రి రైస్ మిల్ ఇండస్ట్రీ పేర సదర వ్యక్తి పౌర సరఫరాల శాఖ అధికారుల అనుమతి లేకుండా ధాన్యం ఐకెపి సెంటర్ల ద్వారా 10 కోట్ల రూపాయల విలువచేసే సిఎంఆర్ ధాన్యాలను కొనుగోలు చేసినట్లు అప్పట్లో బిజినెస్ అధికారులు స్పష్టం చేసింది. అంతేగాక లీజుపై మిల్లును నడిపిస్తున్న వ్యక్తులు కమిషనర్ ఆఫ్ సివిల్ సప్లై అధికారుల అనుమతి లేకుండా, అసలు మిల్లు యజమాని సంతకం లేకుండా కొనుగోలు చేసిన 10 కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ సీఎంఆర్ ధాన్యా%శీ% ఏమైనట్లు, ఆ మిల్లుకు సంబంధించిన వ్యక్తులు ప్రభుత్వానికి ఆ పది కోట్ల రూపాయలు చెల్లించినారా లేదా అన్న విషయాన్ని జిల్లా శాఖ పౌరసరఫరాల శాఖ అధికారులు స్పష్టం చేయాల్సింది. ఇది ఇలా ఉండగా కాదాంబరి మిల్లులో గతంలో జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. 2022-2023 సంవత్సరానికి గాను వివిధ ప్రభుత్వ వడ్ల కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన 40,000 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని క్లస్టర్ బిల్లింగ్ రైస్ రూపంలో ప్రభుత్వానికి పెట్టాల్సిన బియ్యం సదర్ రైస్ మిల్ యజమాని ఇతర రాష్ట్రాలకు విక్రయించుకున్నట్లు అప్పట్లో అధికారులు నిర్ధారించిన విషయం తెలిసిందే. అంతేగాక సుమారు 20 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు విక్రయించుకోగా సుమారు50 కోట్ల రూపాయల కొన్ని నెట్లో అప్పుడు అధికారులు చేపట్టిన విచారణలో వెళ్ళడైనట్లు తెలిపియుండివి. అయితే సదరు మిల్లు యజమాని 2022-2023 సంవత్సరానికి గాను ప్రభుత్వానికి చెల్లించాల్సిన సిఎంఆర్ చెల్లించాడా లేక బాకీపడ్డ బకాయలను ప్రభుత్వానికి చెల్లించాడా లేదా అన్న విషయాన్ని యాదాద్రి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది. అదేవిధంగా శ్రీ లక్ష్మీ రైస్ ఇండస్ట్రీ వారు 2011 నుండి 2013 వరకు ప్రభుత్వానికి బాకీపడ్డ సీఎంఆర్ వడ్ల బకాయిలు సుమారు 12 కోట్ల రూపాయల బకాయిలను వారు ప్రభుత్వానికి చెల్లించారా లేదన్న విషయాన్ని జిల్లా పోరా సరఫరాల శాఖ అధికారులు ఎందుకు స్పష్టం చేయటం లేదని విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. ఇది ఇలా ఉండగా గతంలో రబీ సీజన్ లో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు సెంటర్ల ద్వారా రైతుల నుండి సేకరించిన వారి ధాన్యాన్ని క్లస్టర్ మిల్లింగ్ రైస్ ను జిల్లా సివిల్ సప్లై అధికారులతో పాటు డిఎం కలిసి ఎఫ్సిఐకి బియ్యం పెట్టాల్సిండే. 27 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కు పెట్టకుండా ప్రైవేట్ లో విక్రయించుకున్నారని ఆరోపణలపై అప్పటి రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విచారణ నివేదిక పై ఇప్పటివరకు ఏమైనా చర్యలు చేపట్టారు లేదా అన్న విషయాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది. లేదా ఏ నెలలో సి ఎం ఆర్ బియ్యం నిల్వలు ఉన్నాయా అన్న విషయాన్ని ప్రభుత్వానికి స్పష్టం చేయాల్సింది. అంతేగాక పౌర సరఫరాల శాఖలో డిఎంగా పనిచేస్తున్న గోపికృష్ణ గత ఆరు సంవత్సరాలుగా ఒకే చోట విధులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు కోక కొల్లలు, అంతేగాక సివిల్ సప్లై లారీ కాంట్రాక్టర్లకు బినామీగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై కూడా అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది. అంతేగాక జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు ఒకానొక సమయంలో మాట్లాడుతూ రైస్ మిల్లి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని శవాలపై పేలాలు ఏరుకునే విధంగా వ్యవహరించరాదని పాత్రికేయులకు హితవు పలికారు. మరి శవాలపై పేలాలు ఏరుకోవద్దని హితవు పలికిన సదర్ మిల్లరు పక్షం రోజుల్లో ప్రభుత్వానికి గతంలో అమ్ముకున్న సిఎంఆర్ వడ్ల కు సంబంధించిన కోట్లాది రూపాయలు ఇలా ప్రభుత్వానికి చెల్లిస్తున్నారని సదరు వ్యక్తులు ప్రశ్నిస్తున్నారు.

## అణాపైసా అవినీతి లేదు

(మొదటి పేజీ తరువాయి)..

ఓఆర్ఆర్పై అనేకసార్లు కుంభకోణం అని మాట్లాడారని, మరి ఆ లీజును ఎందుకు రద్దు చేయడం లేదని అడిగారు.

### వాస్తవాలు ఎలా బయటకు వస్తాయ్..

సిఎం రేవంత్ రెడ్డి మున్సిపల్, హెూంశాఖ మంత్రిగా ఉన్నారని, ఇలాంటి సందర్భంలో సిట్ ద్వారా తన పరిధిలో ఉన్న అధికారులతో వాస్తవాలు ఎలా బయటకు వస్తాయని కెటిఆర్ ప్రశ్నించారు. తన సొంత శాఖ అధికారులతో దర్యాప్తు చేస్తే నిజాలు ఎలా బయటకు వస్తాయో రేవంత్ చెప్పాలని డిమాండ్ చేశారు. అందుకే ఓఆర్ఆర్ లీజును వెంటనే రద్దుచేసి.. సిట్టింగ్ జడ్జితో కానీ రిటైర్డ్ జడ్జితో కానీ నిష్పాక్షిక విచారణ జరిపించాలని కోరారు. ఒకవేళ కుంభకోణం జరిగి ఉంటే ఆయాచితంగా లబ్ధి జరిగిన కంపెనీని కాంట్రాక్టు ఎందుకు రద్దు చేయడం లేదని నిలదీశారు. కోకాపేట భూములపై రూ.10 వేల కోట్ల కుంభకోణం అంటున్నారని, స్కామ్ అయితే ఆ భూముల అమ్మకాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని పేర్కొన్నారు. ఎంఎల్ఎలకు స్పీకర్ శిక్షణ ఇచ్చారని, ప్రతిపక్ష సభ్యులపైకి వాటర్ బాటిళ్లు, పేపర్లు విసరడం ఎలా అని శిక్షణ ఇచ్చారా..? ప్రశ్నించారు. స్పీకర్ దళితుడు అంటూ పదే పదే చెప్పడం స్పీకర్ గౌరవాన్ని తగ్గించేలా చేయడమే అని కెటిఆర్ వ్యాఖ్యానించారు.

## ఇది డొల్ల కేసు..

(మొదటి పేజీ తరువాయి)..

ఈ సందర్భంగా హరీష్రావు మాట్లాడు తూ, కెటిఆర్పై సిఎం రేవంత్ రెడ్డి అక్రమంగా బనాయించిన కేసును ప్రాథమికంగా పరిశీలించిన హైకోర్టు.. అరెస్టు చేయొద్దని ఉత్తర్వులు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కేసులో తొలి అడుగులోనే నైతిక విజయం సాధించిన కెటిఆర్ అభినందనలు తెలిపారు. అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడారని, గోబెల్స్ ప్రచారం చేశారని హరీష్రావు మండిపడ్డారు. ఫార్ములా ఈ రేసులో రూ.600 కోట్ల అవినీతి అంటూ సిఎం అసత్యాన్ని చెప్పే ప్రయత్నం చే శారని ఆరోపంచారు. ఈ కారు రేసింగ్ మీద సభ లో చర్చ జరపాలని తాము అడిగామని, వాస్తవాలు ప్రపంచానికి చెబుదాం, ప్రజలకు వాస్తవాలు తెలియాలి అని స్పీకర్ను కలిసి కోరామని చెప్పా రు. కేసు పెట్టవద్దని తాము అడగటం లేదని, చ ర్చ పెట్టండి అని అడిగామని పేర్కొన్నారు. చర్చకు ఎందుకు ఒప్పుకోలేదు.. ప్రజలకు వాస్తవాలు తెలియవద్దా..? అని ప్రశ్నించారు. ఫార్ములా-ఈ రేస్కు మూడో విడత కింద 50 శాతం నిధులు చెల్లించకపోవడం వల్ల అగ్రిమెంట్ రద్దు చేసుకుంటున్నామని ఎవివి కంపెనీ డిసెంబరు 22న దాన కిశోర్కు లేఖ రాసిందని తెలిపారు. 50 శాతం నిధులు అంటే కేవలం రూ.45 కోట్లు మాత్రమే అని పేర్కొన్నారు. కానీ రేవంత్ రెడ్డి 600 కోట్ల నష్టం అంటున్నారని మండిపడ్డారు. వాస్తవానికి రాష్ట్రానికి 700 కోట్ల లాభం జరిగిందని చెప్పారు. రేవంత్ తుగ్లక్ పనుల వల్ల, పిచ్చి పని వల్ల రాష్ట్రానికి 700 కోట్ల నష్టం జరిగిందని పేర్కొన్నారు.

ఫార్ములా ఇ రేస్ నిర్వహణ వల్ల ఆరేడు వందల కోట్లు హైదరాబాద్కు మేలు జరిగింది అని 2022లో నీల్సన్ అనే ప్రఖ్యాత సంస్థ చెప్పిందని గుర్తు చేశారు. ఈ వ్యవహారంలో కెటిఆర్ మీద కేసు ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. ఇందులో అవినీతి జరగలేదని, మరి ఎసిబి కేసులు ఎందుకు పెట్టిందని అడిగారు. ఫార్ములా -ఈ కార్ రేసింగ్ వల్ల తెలంగాణ ప్రతిష్ఠ పెరిగిందని వ్యాఖ్యానించారు. తమిళనాడు ప్రభుత్వం ఫార్ములా- 4 నిర్వహించి రూ.140 కోట్లు ఖర్చు పెట్టిందని, చంద్రబాబు ప్రభుత్వం రూ.120 కోట్లు ఖర్చు పెట్టి ఆఫ్రో- ఏసియన్ గేమ్స్ నిర్వహించిందని చెప్పారు.

## తెలంగాణ సర్వే ల్యాండ్ రికార్డ్ వరంగల్ జిల్లా కార్యవర్గం ఎన్నిక



వరంగల్, 20డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త :

తెలంగాణ సర్వే ల్యాండ్ రికార్డ్ వరంగల్ జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం నిర్వహించిన తెలంగాణ సర్వే ల్యాండ్ రికార్డ్ వరంగల్ జిల్లా కార్యవర్గ ఎన్నికలకు ముఖ్య అతిథిగా టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ పాల్గొని మాట్లాడుతూ సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఉద్యోగులు ప్రతి ఒక్కరు టీఎన్జీవోస్ పిలుపు నిచ్చిన నేపథ్యంలో ఆ పిలుపులో భాగస్వాములు కావాలని, సంఘ బలోపేతానికి అందరూ కృషి చేయాలని, సర్వే ల్యాండ్ రికార్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, ఎన్నికల అధికారి ఎర్ర ప్రగడ గణేష్, రాజేశ్వరరావు, సందీప్ సదయ్య, రాజేశ్వర చారి తదితరులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని పరిచయం చేశారు. తెలంగాణ సర్వే ల్యాండ్ రికార్డ్స్ స్పెషల్ యూనిట్ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా వీ.సందీప్ కార్యదర్శిగా కే.వీరస్వామి, కోశాధికారి కుశాల్ కుమార్, ఉపాధ్యక్షులు జి.సదయ్య, జి.గీత, సహాయ కార్యదర్శిగా ఎస్ రాజిరెడ్డి, ఈ.రజిత, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కె.భాస్కర్, ప్రచార కార్యదర్శి గా ఆర్.సరస్వతి, కార్యవర్గ సభ్యులుగా, జి.విద్యశ్రీ, శ్రీనివాసరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బాలికలు పురుషులకు సమానంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాదించాలి

వరంగల్,20డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:

వర్ధన్నపేట, గీసుగొండ మండలాల స్నేహ సంఘాల లీడర్ల వరంగల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఆర్డిఓ కౌసల్యాదేవి పాల్గొని ప్రసంగించారు. కిశోర బాలికలకు వయసులో వచ్చే మార్పులతోపాటు సమాజంలో పురుషులకు సమానంగా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించుటలో ఎదురయ్యే సమస్యలను ఎలా అధిగమించాలనే అంశాల పైన పలు సూచనలు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవితో పాటు గీసుగొండ, వర్ధన్నపేట మండలాల వివోఏలు, సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సెంట్రల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు



పటాన్చెరువు,20డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎన్ ఎస్ఎస్ అరే సెల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ ని స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో నిర్వహించారు. శుక్రవారం పటాన్చెరువులోని అమేధా హాస్పిటల్స్ డాక్టర్స్ రవి, రాజేంద్ర లు గ్రామంలోని వృద్ధులను, అస్వస్థతలో ఉన్న మహిళలను, స్కూల్ విద్యార్థులను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను పరీక్ష నిర్వహించి, ఉచితంగా మందులను అందించారు. సాత్విక్ రూరల్ అండ్ యూత్ ఇంటిగ్రేటెడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రెగ్నెంట్ మహిళలకు రక్తహీనత ఉన్నటువంటి విద్యార్థులకు, వృద్ధులకు పోషక ఆహారాన్ని ఉచితంగా సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజమాత ఫౌండేషన్ నిర్వాహకులు ఉదయ్ కుమార్ రెడ్డి, జనం కోసం మనం ఫౌండేషన్ నిర్వాహకులు హరికృష్ణ, శశికళ నిర్వహణలో పాల్గొని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రొఫెసర్ భీమ్ సింగ్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ బి.కృష్ణయ్య పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి సహకారమందించిన పాఠశాల ప్రధానో పాధ్యాయులు జయకృష్ణ, హరికృష్ణ, ఎన్.విశ్వనాథ్, ఉదయ్ కుమార్ లకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దోపిడీ కోసం తెచ్చిందే ధరణి

(మొదటి పేజీ తరువాయి)..

దానికోసమే పటిష్టమైన చట్టాన్ని తెస్తున్నామన్నారు. ప్రతిపక్ష పార్టీ అహంభావం, అహంకారంతో అసెంబ్లీలో ఈ చర్చను అడ్డుకోవాలని ప్రయత్నించిందని విమర్శించారు. తెలంగాణలో భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం అనేక పోరాటాలు జరిగాయని గుర్తుచేశారు. రావి నారాయణ రెడ్డి, అరుట్ల కమలాదేవి, అరుట్ల రాంచంద్రారెడ్డి, మల్లు స్వరాజ్యం, భీం రెడ్డి నర్సింహారెడ్డి, చిట్యాల ఐలమ్మ వంటి వారు భూమి కోసమే పోరాటాలు చేశారన్నారు. వారు భూమిని ఆత్మగౌరవంగా, హక్కుగా భావించి సాయుధ రైతాంగ పోరాటం చేశారని వివరించారు. పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దుకు కొంతమంది భూమిపై ఆధిపత్యం చలాయించడమే కారణమని చెప్పారు. భూమిలేని పేదలకు అసైన్డ్ పట్టాలు ఇచ్చి ఇందిరాగాంధీ పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారనీ, నిజమైన భూ యజమానుల హక్కులు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందన్నారు. మాజీ సీఎం కే చంద్రశేఖరరావు (కేసీఆర్) తన మెదడును రంగరించి ధరణి పేరుతో అద్భుత చట్టాన్ని తీసుకొస్తున్నామని చెప్పారని ఎద్దేవా చేశారు. 2010లోనే ఒడిస్సా ప్రభుత్వం 'ఈ-ధరణి' పేరుతో ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కంపెనీకి అప్పగించిందనీ, అనుభవం, నైపుణ్యం లేని సంస్థకు 'ఈ-ధరణి' పోర్టల్ను ఇవ్వడాన్ని 2014లో కాగ్ తప్పుపట్టిందని వివరించారు. అలాంటి లోపభూయిష్టమైన ధరణిని కేసీఆర్ తెలంగాణ ప్రజలపై ఎందుకు బలవంతంగా రుద్దారో చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు.

ఇదీ ధరణి భాగోతం : 2018లో ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ సంస్థతో పాటు గాదె శ్రీధర్కు చెందిన ఈ సెంట్రిక్, విస్సెన్ ఇన్ఫోటెక్ సంస్థలు సంయుక్తంగా కాంట్రాక్టు సాధించు కున్నాయనీ, క్రిమినల్ నేపథ్యం ఉన్న కంపెనీలను టెండర్లలో నిషేధించే విధానం ఉన్నా, అప్పటి సీఎం కేసీఆర్ ఆ పని చేయలేదన్నారు. భూ రిజిస్ట్రేషన్లకు సంబంధించి అన్ని రకాల బాధ్యతలు ఆ కంపెనీకి అప్పగించారనీ, ఆ తర్వాత ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ సబ్సిడరీ కంపెనీ అయిన 'టెరాసిస్' ధరణి కాంట్రా క్టును దక్కించుకుం దన్నారు. ఈ కంపెనీలో 99 శాతం షేర్లను ఫిలిప్పిన్స్ దేశానికి చెందిన ఫాల్కన్ ఎస్జీ అనే సంస్థ రెండు దఫాలుగా 2021లో కొనుగోలు చేసిందనీ, మిగిలిన ఒక్క శాతం వాటా మాజీ మంత్రి కేటీఆర్ మిత్రుడు గాదె శ్రీధర్రాజు కొనుగోలు చేశారని ఆరోపించారు. ఆ ఒక్క శాతం షేరుతో శ్రీధర్ రాజు టెరాసిస్కు సీఈవోగా అవతారం ఎత్తారని వివరించారు. ఆ తర్వాత ఫాల్కన్ ఎస్జీ (ఫిలిప్పిన్స్) సంస్థలోని వంద శాతం షేర్లను సింగపూర్కు చెందిన ఫాల్కన్ ఇన్వెస్టిమెంట్స్ (సింగపూర్) అనే సంస్థ కొనుగోలు చేసింది. దీనిలో వందశాతం వాటాలను స్పారో ఇన్వెస్ట్మెంట్స్, జీడబ్ల్యూ స్కై, హిల్ బ్రూక్స్ ఇన్వెస్టిమెంట్స్, పారడిగ్మ్ ఇన్నో వేషన్స్, క్వాంటెలా ఐఎన్సీ, ఫాల్కన్ ఇన్వెస్ట్మెంట్స్ (సింగపూర్) అనే కంపెనీలు కొను గోలు చేశాయని తెలిపారు. ఆ తర్వాత స్పారో ఇన్వెస్ట్మెంట్స్ అనే సంస్థలో 100 శాతం వాటాలు గేట్వే ఫండ్-2 అనే కంపెనీ చేతుల్లోకి వెళ్లాయని చెప్పారు. ఆ కంపెనీ మూలాలు పన్ను ఎగవేతలు, ఆర్థిక నేరాలకు కేంద్రమైన సైమన్స్ ఐలాండ్ అనే దీవిలో ఉన్నాయనీ, హిల్ బ్రూక్స్ ఇన్వెస్టిమెంట్స్ సంస్థ మూలాలు కూడా పన్ను ఎగవేత, ఆర్థిక నేరాలకు నిలయమైన బ్రిటీష్ వర్జిన్ ఐలాండ్స్లో ఉన్నాయని తెలిపారు. ధరణి పోర్టల్ నిర్వహిస్తున్న వారిలో ఎవరూ ఈ దేశానికి చెందిన వ్యక్తులు కాదనీ, అలాంటి వ్యక్తుల చేతుల్లోకి తెలంగాణ రైతుల భూముల వివరాలు పెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. రెవెన్యూ డిపార్ట్మెంట్, భూ యజమానికి మధ్య ఉండాల్సిన డేటాను డిజిటల్ పోర్టల్ నెపంతో ఇతర దేశాల్లో ఆర్థిక నేరాల్లో ఇరుక్కుపోయిన సంస్థలకు అప్పగించి, రైతుల సంపూర్ణ డేటాను వాళ్ల చేతుల్లో పెట్టారని వివరించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066